జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528


రంగారెడ్డి | మంగళవారం 28 అక్టోబర్ 2025 | సంపుటి : 15 | సంచిక : 263 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## మొంథా తుఫాన్.. ఈదురు గాలులతో కూడిన

# భారీ వర్షం




- ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు
- మానవ ప్రయత్నంలో ఎలాంటి అలసత్వం కనిపించకూడదు
- కృష్ణా జిల్లాలో అతిభారీ వర్షాలకు అవకాశం
- పునరావాస కేంద్రాల్లో ఒక్కో కుటుంబానికి రూ. 3 వేలు నగదు
- 25 కిలోల బియ్యం, ఇతర నిత్యావసర వస్తువుల పంపిణీ
- జిల్లా కలెక్టర్లు, ఎస్పీల టెలికాన్ఫరెన్స్ సీఎం చంద్రబాబు ఆదేశం

**అమరావతి**

మొంథా తుఫాన్ రాష్ట్రాన్ని అతలాకుతలం చేస్తోంది. కాకినాడ, విశాఖపట్నం, విజయనగరం, కోనసీమ డా. బీఆర్ అంబేద్కర్, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు, మిగిలిన జిల్లాలో భారీ వర్షాలు కురుస్తాయని ఇప్పటికే వాతావరణ శాఖ అధికారులు వెల్లడించిన విషయం తెలిసిందే. దీంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సోమవారం జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, ఇతర అధికారులతో ముఖ్యమంత్రి టెలికాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలు చేశారు. అత్యవసర వైద్య సేవలు అందించేందుకు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలి. పునరావాస కేంద్రాల్లో మెడికల్ క్యాంపులు నిర్వహించాలి, నాణ్యమైన ఆహారాన్ని అందించాలి. పునరావాస కేంద్రాలకు ప్రత్యేకంగా ఇన్‌చార్జ్‌లను నియమించాలి. పునరావాస కేంద్రాల్లో ఒక్కో కుటుంబానికి రూ.3,000 చొప్పున నగదు, అలాగే 25 కేజీల బియ్యంతో సహా నిత్యావసరాల పంపిణీ. తాగునీటి సమస్య తలెత్తకుండా, ఎక్కడా కలుషితం కాకుండా చూసుకోవాలి. తుఫాను ప్రభావిత జిల్లాల్లో - మిగతా3లో




## తుఫాన్‌పై సీఎం చంద్రబాబుతో ఫోన్లో మాట్లాడిన ప్రధాని మోదీ

### రాష్ట్రానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ప్రధాని భరోసా

### పీఎంవోతో సమన్వయ బాధ్యతలు మంత్రి లోకేష్‌కు అప్పగించిన సీఎం

**అమరావతి**

మొంథా తుఫాన్ ప్రభావాన్ని, నెలకొన్న పరిస్థితులను ఎప్పటికప్పుడు ప్రజలకు చేరేలా రియల్ టైమ్‌లో సమాచారం అందించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ఇందుకు సంబంధించి మంగళవారం ఉదయం నుంచి ప్రతీ గంటకూ తుఫాన్ బులిటెన్లు విడుదల చేస్తూ, అప్రమత్తం చేయాలని సూచించారు. సచివాలయంలోని ఆర్టీజీఎస్ కేంద్రంలో మొంథా తుఫాన్ కారణంగా నెలకొన్న పరిస్థితులు, చేపట్టాల్సిన సహాయక చర్యలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు సీఎం పలు సూచనలు చేశారు. ఎక్కడా సమాచార పంపిణీ వ్యవస్థకు అంతరాయం కలగకుండా చూసుకోవాలని చెప్పారు. కమ్యూనికేషన్ వ్యవస్థను బలోపేతం చేసుకునేందుకు శాటిలైట్ ఫోన్లు వినియోగించాలని, మొబైల్ టవర్లు ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. తుఫాన్ ప్రభావం ఎక్కువ ఉండే 2,707 గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. 110 మండలాల్లోని సచివాలయాల్లో 3,211 జెనరేటర్లను - మిగతా3లో



## భయభ్రాంతులకు ? గురిచేయొద్దు


- మొంథా తుపాను నేపథ్యంలో ప్రభుత్వ యంత్రాంగం పూర్తి సన్నద్ధం
- తుపాను వార్తలపై సోషల్ మీడియా, డిజిటల్ మీడియా సంయమనం పాటించాలన్న అనిత
- తప్పుడు థంబ్‌నెయిల్స్‌తో ప్రజలను భయభ్రాంతులకు గురిచేయొద్దని స్పష్టం
- సంచలన హెడ్డింగులతో గందరగోళం సృష్టించడం చట్టవిరుద్ధమని వెల్లడి
- విపత్కర సమయంలో బాధ్యతగా వ్యవహరించాలని మీడియాకు హోంమంత్రి విజ్ఞప్తి

**అమరావతి:**

ఏపీకి మొంథా తుపాను ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో ప్రభుత్వ యంత్రాంగం పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉందని, సహాయక చర్యలకు సర్వసన్నద్ధంగా ఉందని రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో ప్రజలకు వాస్తవ సమాచారాన్ని అందించాల్సిన బాధ్యత మీడియాపై ఉందని, ముఖ్యంగా సోషల్ మీడియా, డిజిటల్ మీడియా సంస్థలు సంయమనం పాటిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. సంచలనాల కోసం - మిగతా3లో

## ఈ సమయంలో ఇటువంటి ప్రచారాలా?

- మొంథా' తుపానుపై అసత్య ప్రచారాలు
- వదంతులు నమ్మవద్దని ప్రజలకు పవన్ కల్యాణ్ విజ్ఞప్తి
- కాకినాడలో వాతావరణం ప్రశాంతంగా ఉందని వెల్లడి
- రేపు రాష్ట్ర తీరాన్ని దాటనున్న మొంథా తుపాను
- అధికారిక సమాచారం కోసం కలెక్టర్, పోలీసు ఖాతాలను చూడాలని సూచన
- విపత్తు సమయంలో అప్రమత్తంగా ఉండాలని పిలుపు



**అమరావతి:**

ఆంధ్రప్రదేశ్‌ను 'మొంథా' తుపాను సమీపిస్తున్న వేళ, సోషల్ మీడియాలో వ్యాపిస్తున్న అసత్య ప్రచారాలపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. విపత్తు సమయంలో ప్రజలను భయాందోళనలకు గురిచేసేలా తప్పుడు సమాచారం వ్యాప్తి చేయవద్దని ఆయన హెచ్చరించారు. రేపు రాత్రి మొంథా తుపాను రాష్ట్ర తీరాన్ని దాటనుందన్న నేపథ్యంలో, కాకినాడ పరిసర ప్రాంతాల్లో ఇప్పటికే తుపాను ప్రభావం తీవ్రంగా ఉందంటూ కొందరు ప్రచారం చేస్తున్నారని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. అయితే, ఈ ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదని, ప్రస్తుతం కాకినాడలో వాతావరణం ప్రశాంతంగానే ఉందని ఆయన స్పష్టం చేశారు. తుపాను పరిస్థితిపై వాస్తవ సమాచారం కోసం ప్రజలు ఆందోళన చెందవద్దని, కాకినాడ జిల్లా కలెక్టర్, కాకినాడ పోలీసుల అధికారిక సోషల్ మీడియా ఖాతాలను అనుసరించాలని సూచించారు. ఆయా ఖాతాల ద్వారా వెలువడే సమాచారం, సూచనలను పాటిస్తూ - మిగతా3లో




## 12 రాష్ట్రాలలో ఎస్ఐఆర్ రెండో దశను ప్రారంభిస్తాం

- కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేశ్ కుమార్
- 1951నుంచి 2004 వరకు ఎనిమిది సార్లు ఎస్ఐఆర్ నిర్వహించారు
- 21ఏళ్ల తర్వాత మళ్లీ ఎస్ఐఆర్ విజయవంతంగా పూర్తి చేస్తున్నాం.
- బిహార్‌లో ఎస్ఐఆర్‌పై ఎవరు అభ్యంతరాలు చెప్పలేదు
- త్వరలో రెండో దశలో 12 రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల్లో ఎస్ఐఆర్ నిర్వహిస్తాం.

## డిజిటల్ అరెస్ట్.. అత్యంత భయంకరమైన ముప్పు

- డిజిటల్ అరెస్టును ప్రజలకు ఉన్న అత్యంత భయంకరమైన ప్రమాదాల్లో ఒకటిగా
- ఇటువంటి వాటిని ఎదుర్కోవాలంటే సైబర్ నేరాలపై ప్రజలకు పోలీసులు సరైన అవగాహన కల్పించాలి
- పోలీసుల పట్ల ప్రజలకు భయం ఉండకూడదని, వారు తమకు రక్షణగా నిలుస్తారనే గౌరవం ఉండాలి
- రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము



## రైల్వే ప్రాజెక్టులపై స్పెషల్ ఫోకస్

- రైల్వే ప్రాజెక్టులపై సంబంధిత అధికారులకి కీలక సూచనలు
- ఏపీలో రైల్వే ప్రాజెక్టులకు సంబంధించి తక్షణం చేపట్టాల్సిన చర్యలు, రైల్వేశాఖ దృష్టికి తీసుకెళ్లాల్సిన అంశాలపై చర్చించారు
- ప్రస్తుతం ఏపీలో పురోగతిలో ఉన్న రూ.33,630 కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టుల పనులు చేపట్టాలి



## కొత్త సీజేఐగా సూర్యకాంత్



- తదుపరి సీజేఐగా జస్టిస్ సూర్యకాంత్ పేరును ప్రతిపాదించిన సీజేఐ బీఆర్ గవాయ్
- సుప్రీంకోర్టులో అత్యంత సీనియర్ న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ సూర్యకాంత్..
- 2001 మార్చిలో ఆయన సీనియర్ న్యాయవాదిగా నియమితులయ్యారు

# మున్సిపల్ కౌన్సిల్ సమావేశం రసాభాస



**అక్టోబర్ 27 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** ప్రొద్దుటూరు మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ సమావేశ భవనంలో సోమవారం మున్సిపల్ ఛైర్మన్ భీముని పల్లె లక్ష్మిదేవి నాగరాజు అధ్యక్షతన జరిగిన కౌన్సిల్ సమావేశం రసాభాసగా సాగింది. ఈ సమావేశంలో ఎక్స్ అఫీషియో సభ్యులుగా స్థానిక ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి హాజరయ్యారు. పట్టణంలో దసరా పండుగ సందర్భంగా ఏర్పాటు చేస్తే ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసే క్రమంలో పాలకమండలి ఆమోదం తెలిపిన ఎగ్జిబిషన్ గెజిట్ లోని నిబంధనల ఉల్లంఘున పై మున్సిపల్ అధికారులు సమాధానం చెప్పాలని వైసీపీ కౌన్సిల్ సభ్యులు నిలదీశారు. ముందుగా ఉప్పల్ అధికారులు 19 అంశాలతో కూడిన అజెండాను కౌన్సిల్ ముందు ఉంచారు. అందులో ప్రధానంగా పట్టణంలో కుక్కల సమస్య అధికంగా ఉందని సభ దృష్టికి తెచ్చారు. ఇదే విషయంపై మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి మాట్లాడుతూ గతంలో ఆపరేషన్ చేసిన కుక్కలనే తిరిగి తరలించడంపై ఆయన మండిపడ్డారు. ఒక్కో కుక్క కు మున్సిపల్ విధులనుండి 1550 రూపాయలు చెల్లిస్తున్నామని తెలిపారు కానీ మున్సిపల్ అధికారులు ఆపరేషన్ చేసిన కుక్కల్ని తిరిగి తరలించడంపై కుక్కల విషయంలో కూడా అధికారులు అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపించారు. ఆపరేషన్ చేసిన కుక్కలను ఎందుకు తరలిస్తున్నారో అధికారులు సమాధానం చెప్పాలని త్వరగా తరలించిన మాట వాస్తవం ఉందని కానీ అక్కడ వైద్యులు పరిశీలించి ఆపరేషన్ చేసిన కుక్కలను తిరిగి పంపిస్తారని తెలిపారు. అలాగే ప్రధానంగా దసరా పండుగ సందర్భంగా ఏర్పాటు చేసే ఎగ్జిబిషన్కు సంబంధించిన గెజిట్ మేరకు కాకుండా అధికారులు వ్యవహరించడంపై వైస్ చైర్మన్ బంగారు రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ గెజిట్లో పొందుపరిచిన మేరకు ఎగ్జిబిషన్ గుత్తేదారుడు పూర్తి చెల్లింపులు చేసిన తర్వాతనే అనుమతులు ఇవ్వాలన్న దాన్ని ఉల్లంఘించి అధికారులు పూర్తి చెల్లింపులకు సంబంధించి చెక్కులు తీసుకొని అనుమతులు ఇచ్చామని చెప్పడం పై బంగారు రెడ్డి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ చైర్ పర్సన్ దృష్టికి తీసుకురాకుండా చెక్కులు తీసుకున్నామని చెప్పడంలో అధికారులు గుత్తేదారునికి మేలు చేసేలా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఇదే విషయంపై ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులు రెడ్డి కల్పించుకొని ఈ అంశం కోర్టులో ఉందని కోర్టులో ఉన్న అంశాన్ని కౌన్సిల్లో చర్చకు తావు లేదని తెలిపారు. ఎమ్మెల్యే వరద వ్యాఖ్యలకు స్పందించిన బంగారు రెడ్డి తమతో ఈ అంశాలపై చర్చ జరపకుండా తోక ముడిచి కోర్టులో ఉందని చెప్పడం సిగ్గుచేటు అన్నారు. కేవలం అధికార పార్టీ కి కొమ్ముకాస్తూ అధికారులు గుత్తేదారునికి మేలు చేసేలా వ్యవహరిస్తున్నారని ఈ అంశాన్ని కోర్టులో తేల్చుకుంటామని కోర్టులో అధికారులు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంటుందన్నారు. మొత్తం 19 అంశాలకు గాను 18 అంశాలు కౌన్సిల్ ఆమోదం పొందాయి. ఓకే అంశం మాత్రం వాయిదా వేశారు. అలాగే మెప్మా శాఖకు సంబంధించి వస్తువుల విషయంలో అధిక రేట్లు పెట్టారని కౌన్సిల్ సభ్యులు సభ దృష్టికి తెచ్చారు. వస్తువులపై అధిక రేటు పెట్టడం వల్ల ఎవరు కొనేందుకు ముందుకు రావడం లేదని రేటు తగ్గిస్తే కొనుగోలుకు ముందుకు వస్తారని సభ్యులు సభ దృష్టికి తెచ్చారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ చిత్తా రవిచంద్ర రెడ్డి మున్సిపల్ ఇంజనీర్ మరియు సానిటరీ ఇన్స్పెక్టర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు జరగాల్సిన వైసీపీ ప్రజా ఉద్యమ ర్యాలీ వాయిదా



**గుంతకల్లు అక్టోబర్ 27 (ప్రజా జ్యోతి):**గుంతకల్లులో ఈనెల 28న తలపెట్టిన ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేపట్టే ప్రజా ఉద్యమ ర్యాలీని పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వాయిదా వేసినట్లు, వైసీపీ అనంతపురం జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతి రెడ్డి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు.మొంథా తుఫాన్ నేపథ్యంలో నిరసన ర్యాలీని నవంబర్ 4న నిర్వహించను న్నట్లు తెలియజేశారు.

## ఓ డ్వాక్రా మహిళ ఈ యాప్ ను డౌన్లోడ్ చేసుకో మన అప్పు మన వివరాలు మనమే తెలుసుకోవచ్చు

**అక్టోబర్ 27 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** ఏపీలో డ్వాక్రా మహిళల కష్టాలకు చెక్ పడింది. స్వయం సహాయక సంఘాలకు పారదర్శక సేవలు అందించేందుకు ప్రభుత్వం కొత్త యాప్‌లను ప్రవేశపెట్టింది. ఇప్పటికే “మన డబ్బులు.. మన లెక్కలు”, “స్త్రీనిధి” ద్వారా డీఆర్డీఏ- వెలుగు శాఖల అధికారులు వివరాలు సేకరించారు. తాజాగా “మొబైల్ బుక్ కీపింగ్.2” ను తీసుకొచ్చారు. వీవోఏలు క్షేత్రస్థాయిలో సభ్యుల ఇళ్లకు వెళ్లి, అక్కడే జీపీఎస్ ఆన్ చేసి, ఫొటోలు, ఇతర వివరాలను నమోదు చేస్తున్నారు. ఈ కొత్త యాప్‌ల ద్వారా స్వయం సహాయక సంఘాల కార్యకలాపాల్లో పారదర్శకతను పెంచాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. యాప్‌తో, వీవోఏలు (వాలంటీర్లు) నేరుగా సభ్యుల ఇళ్లకు వెళ్తారు. అక్కడ, సంఘం సభ్యుల వివరాలను, వారి ఆర్థిక లావాదేవీల వివరాలను సేకరిస్తారు. డ్వాక్రా సంఘాల పనితీరును మరింత పారదర్శకంగా, సులభంగా నిర్వహించడానికి ప్రభుత్వం కృషి చేస్తోంది. మన డబ్బులు.. మన లెక్కలు కొత్త యాప్‌ను అందుబాటులోకి తెచ్చారు. స్త్రీనిధి, బ్యాంకు లింకేజీ, ఉన్నతి, సీఐఎఫ్, సీడ్ క్యాపిటల్ వంటి పథకాల కింద మహిళలకు ఇచ్చే రుణాలు నేరుగా వారికే చేరేలా చూడటం దీని ముఖ్య ఉద్దేశ్యం. ఈ యాప్ ద్వారా సభ్యులు తమ ఐడీ నంబర్‌తో లాగిన్ అయి, తమ పొదుపు, తీసుకున్న రుణాలు, చెల్లింపులు, ఏ పథకాల కింద రుణాలు పొందారు, ఎన్ని వాయిదాలు కట్టారు వంటి వివరాలన్నీ సులభంగా తెలుసుకోవచ్చు. ఈ మేరకు లావాదేవీల్లో అవకతవకలను అరికట్టడానికి ఈ ఆన్‌లైన్ విధానం ఉపయోగపడుతుంది. యాప్‌లో వ్యక్తిగత, సంఘం వివరాలు పూర్తిగా కనిపిస్తాయి. ఇప్పటివరకు చేసిన పొదుపు, తీసుకున్న రుణం, చెల్లింపులు, ఏఏ పథకాల నుంచి పొందారు, ఎన్ని వాయిదాలు కట్టారో సభ్యులు తెలుసుకోవచ్చు. కొన్నిసార్లు లావాదేవీల్లో అవకతవకలు జరుగుతున్నాయని, వాటిని అడ్డుకట్ట వేయడానికి ఈ ఆన్‌లైన్ విధానం ఉపయోగపడుతుందని అధికారులు తెలిపారు. అందుకే ఈ కొత్త యాప్‌లను తీసుకొచ్చారు. ప్రజలు ఈ యాప్‌లపై అవగాహన పెంచుకుని, సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆండ్రాయిడ్ ఫోన్లలో ప్లేస్టోర్ ద్వారా ‘ఉమెన్ పవర్’ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. యాప్‌ను ఉపయోగించడం చాలా సులభం. ముందుగా ఆండ్రాయిడ్ ఫోన్లలో ప్లేస్టోర్ నుంచి ‘ఉమెన్ పవర్’ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. ఆ తర్వాత డీఆర్డీఏ అధికారులు ఇచ్చే లాగిన్ ఐడీతో లాగిన్ అవ్వాలి. ప్రతి సభ్యునికి 20 అంకెలతో కూడిన ప్రత్యేక గుర్తింపు సంఖ్యను కేటాయిస్తారు. ఆ సంఖ్య, పాస్‌వర్డ్‌తో లాగిన్ అయితే, తమ వివరాలన్నీ చూసుకోవచ్చు. ఈ యాప్ ద్వారా మహిళా సంఘాల కార్యకలాపాలు మరింత సులభతరం అవుతాయని భావిస్తున్నారు. డ్వాక్రా మహిళలకు ఈ యాప్‌ల ద్వారా ఎంతో ఉపయోగం ఉంటుందని చెబుతున్నారు.

# చట్టాలను రూపొందించే ప్రజాప్రతినిధులే చట్టాలకు తూట్లు పొడుస్తుంటే ప్రజాస్వామ్యం మనగలదా.

మాజీ ఎమ్మెల్యే జ్యేష్ఠ రమేష్ బాబు ప్రశ్న!

**జి.కొండూరు:(అక్టోబర్ 27 ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు):** ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే జ్యేష్ఠ రమేష్ బాబు సోమవారం పత్రికా ప్రకటన ద్వారా తెలియజేస్తూ.....ప్రజలకు జవాబు దారీతనంగా ఉండాల్సిన ప్రజాప్రతినిధులు ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేసి ప్రజాభివృద్ధి పట్టకుండా ప్రవర్తిస్తున్న తీరు సమకాలీన రాజకీయ పరిస్థితులకు అద్దం పడుతోంది.సాక్షాత్తు ఓ ఎమ్మెల్యే బహిరంగంగా అవినీతిపై చేసిన వ్యాఖ్యలు ఎలా ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశాయో???చెబుతున్న తీరు అత్యంత జుగుప్సాకరంగా ఉంది. 23-10-2025 రెండు రోజుల క్రితం తిరువూరు శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాస రావు (టిడిపి) అదే పార్టీకి చెందిన విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేసినేని శివనాథ్ (చిన్ని) పై చేసిన తీవ్ర ఆరోపణలు, తదనంతర పరిణామాలపై సర్వత్ర చర్చ జరగాల్సిన అవసరం ఎంతైనా ఉంది.తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు ఎన్నికల సమయంలో ఎంపీ చిన్ని తన వద్ద నుంచి కోట్లాది రూపాయలు ఎలా తీసుకున్నారో వివరిస్తూ తన మొబైల్ ఫోన్ వాట్సాప్ స్టేటస్ పెట్టి మరి ముందుగా వివరించారు. దీంతో ఒక్కసారిగా మీడియా ఫోకస్ కొలికపూడిపై పడింది.దీనిపై లోతుగా చర్చలు ఆరంభమయ్యాయి. టీవీ చర్చిలో పాల్గొన్న ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు ఏకంగా ఎంపీ అవినీతిపై పూర్తిస్థాయిలో గళమెత్తారు. కొలికెపూడి చేసిన అవినీతి ఆరోపణలు పై మనం నిశితంగా పరిశీలించాల్సిన అవసరం ఉంది. ప్రజాధనాన్ని ఎలా దండుకుంటున్నారో, అవినీతికి ఎలా ద్వారాలు తెరిచారో ఇట్టే అర్థమవుతుంది. ఎమ్మెల్యే కొలికపూడి చేసిన ఆరోపణలు పాయింట్లు వారీగా.... తిరువూరు మున్సిపాలిటీ చైర్మన్ ఎన్నికల సందర్భంగా కౌన్సిలర్లను డబ్బుతో కొనుగోలు చేయడానికి రేషన్ బియ్యం మాఫియా ఆ డబ్బును సమకూర్చినట్లు ఎమ్మెల్యే స్వయంగా అంగీకరించారు. ఇతర పార్టీలకు చెందిన కౌన్సిలర్లను తమ పార్టీలోకి డబ్బు ద్వారా సంతలో పశువులను బేరమాడి కొనుగోలు చేసినట్లు ఒప్పుకున్నారు.అంటే ప్రజలకు చెందాల్సిన సంక్షేమ పథకాలను కూడా దారి మళ్ళించే మాఫియాతో చేతులు కలిపి ఈ అక్రమాలకు తెగబడ్డారంటే వీరి అరాచకం ఏ స్థాయిలో ఉందో అర్థమవుతుంది. చట్టాలను రూపొందించే ఈ ప్రజా ప్రతినిధులు ఆ చట్టాలను ఎలా అపహాస్యం చేస్తున్నారనే దానికి ఈ సంఘటన ఓ చక్కటి తార్కాణం. ఈ వ్యవహారంలో ఎమ్మెల్యే, ఎంపీ పాత్ర ఎంత ఉందనేది పక్కన పెడితే ప్రజాప్రతినిధ్య చట్టానికి వీరు తూట్లు పొడిచినట్లు కాదా..? ప్రజాస్వామ్యాన్ని పరిహాసం చేసినట్లు వీరే ఒప్పుకున్నట్లు కాదా..? ముందుగా ఈ అంశంపై రాష్ట్ర ఎన్నికల సంఘం జోక్యం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఎమ్మెల్యే బహిరంగ వేదికపై చేసిన వ్యాఖ్యలను సుమోటోగా తీసుకొని మున్సిపల్ చైర్మన్ ఎన్నిక రద్దు చేయాలి. ప్రజా ప్రాతినిధ్య చట్టం ప్రకారం శిక్షించబడాలి. అప్పుడే ఎన్నికల సంఘంపై ప్రజలకు విశ్వాసం కలుగుతోంది.అలాగే ఎమ్మెల్యే కొలికపూడి చేసిన ప్రధాన ఆరోపణలలో వరుసగా ఎంపీకి రూ 5 కోట్లు సమకూర్చానని, ఎంపీ తన మనుషులతో గంజాయి విక్రయిస్తున్నారని, ప్రభుత్వ భూమిలో అపార్ట్మెంట్లు కట్టిస్తానని ప్రజల వద్ద రూ కోట్లు దండుకున్నారని, కన్సల్టెన్సీ ద్వారా విదేశాలలో ఉద్యోగాల పేరిట మోసం చేశారని ఓ మీడియా ఛానల్ చర్చా వేదికలో బహటంగా విమర్శించారు. ప్రజలకు జవాబుదారీతనంగా, ట్రస్టీగా ఉండాల్సిన ప్రభుత్వం లక్షలాదిమందికి ప్రాతినిధ్యం వహిస్తున్న ఎమ్మెల్యే ఆరోపణలపై దృష్టి సారించాలి. ఏడు నియోజకవర్గాల ప్రజలకు నాయకత్వం వహించే ఎంపీ సైతం తన సచ్ఛీలతను నిరూపించుకోవాలి. అదే సమయంలో తిరువూరు



నియోజకవర్గంలో ఎమ్మెల్యే వ్యవహారాలపై వస్తున్న ఆరోపణల నిగ్గు తేల్చాలి. ఎమ్మెల్యే బాహటంగా చేసిన ఐదు కోట్ల వ్యవహారం, రేషన్ బియ్యం మాఫియా సహకారంతో ఎన్నికల ప్రక్రియను అపహాస్యం చేసిన వైనంపై కేంద్ర ఎన్నికల సంఘం వెంటనే జోక్యం చేసుకోవాలి. ఎమ్మెల్యే వ్యాఖ్యలను సుమోటోగా స్వీకరించి దర్యాప్తునకు ఆదేశించాలి. ఇటు రాష్ట్ర ప్రభుత్వం కూడా ఎమ్మెల్యే, ఎంపీ అవినీతి వ్యవహారాలపై సిట్టింగ్ జడ్జితో విచారణ చేయించాలి. అప్పుడే ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతోంది. రాజ్యాంగ హక్కులు, ప్రజాస్వామ్య పరిరక్షణ అంటూ ఉపన్యాసాలకు పరిమితం కాకుండా చేతల్లో చూపించిన వారవుతాం. భావితరాలకు మార్గ నిర్దేశకులమవుతాం. మాజీ ఎమ్మెల్యే జ్యేష్ఠ రమేష్ బాబు తెలిపారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



**బద్వేల్ అక్టోబర్ 27 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని బంకపాలెం గ్రామంలో అనారోగ్యంతో బాల వెంకటయ్య మృతి చెందాడు.బాల వెంకటయ్య నిరుపేద కుటుంబం కావడంతో తెలుగుదేశం పార్టీ బద్వేల్ పట్టణ ప్రధాన కార్యదర్శి మిత్తికాయల రమణ యాదవ్ దృష్టికి తీసుకు వెళ్లారు. బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, నియోజకవర్గ ఇన్చార్జ్ రితీష్ కుమార్ రెడ్డి ల సహకారంతో మృతుడు కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం 33 వ వార్డు కౌన్సిలర్ మిత్తి కాయల సునీత యాదవ్ టిడిపి కార్యకర్తలు ద్వారా ఆ కుటుంబానికి అందజేశారు. పార్టీ తరఫున ఆ కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

# తుఫాన్ తో జాగ్రత్తగా ఉండాలన్న కాకాణి”

**అక్టోబర్ 27 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి)** సర్వేపల్లి నియోజకవర్గం, తోటపల్లి గూడూరు మండలం, పేదూరు గ్రామంలో పర్యటించిన మాజీ మంత్రివర్యులు మరియు నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డా?? కాకాణి గోవర్ధన్ రెడ్డి గారు. పేదూరు పర్యటనలో 30 ఏళ్లుగా, వర్షాలు వస్తే మోకాలు లోతు నీళ్లలో తిరిగే వారమని, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో మంత్రిగా, గ్రామ ప్రధాన రహదారి మొత్తం సిమెంటు రోడ్డుతో నిర్మాణం చేసి, తమకు శాశ్వత పరిష్కారం చూపించారంటూ, కాకాణికి ధన్యవాదాలు తెలియజేసిన పేదూరు గ్రామస్తులు. తుఫాను ప్రభావంతో అధిక వర్షాల నేపథ్యంలో జాగ్రత్తగా ఉండాలని ప్రజలను కోరిన కాకాణి.రాష్ట్రంలోనైనా, ఎక్కడైనా అభివృద్ధి జరిగిందంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలోనే. కూటమిపాలనలో ఎక్కడ చూసినా అవినీతి తప్ప, అభివృద్ధి కనిపించడం లేదు. తరచూ వర్షాలు కురుస్తూ, అనేక ఇబ్బందులు పడుతూ, రైతులు తాము పండించుకున్న పంటకు కనీసం మద్దతు ధర అందక ఇబ్బందుల పాలయ్యారు. కూటమిపాలనలో రైతులకు యూరియా కష్టాలు వెంటాడుతూనే ఉన్నాయి. రైతులు ధాన్యం అమ్ముకున్న తర్వాత ధాన్యం కొనుగోలు కేంద్రాలు తెలుస్తామని కూటమి ప్రభుత్వం ప్రకటించడం హాస్యాస్పదం. రైతులకు పెట్టుబడి సహాయం అన్నదాత సుఖీభవ పథకం ద్వారా అందిస్తామని చంద్రబాబు మోసం చేశాడు. ఆంధ్ర రాష్ట్ర ప్రజలంతా తాము మోసపోయామని గ్రహించారు. రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను దాదాపుగా అమలు చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ వై.యస్. జగన్మోహన్ రెడ్డి గారిది. జగన్మోహన్ రెడ్డి గారి ప్రభుత్వంతో ప్రస్తుత ప్రభుత్వాన్ని పోల్చుకోవడానికి



కూడా వీలు లేకుండా ఘోరమైన పాలన జరుగుతుందని ప్రజలు నిర్ణయానికి వచ్చారు.ఆంధ్ర రాష్ట్ర ప్రజలు మరలా తిరిగి జగనన్న ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారు. అధికారం ఉన్నా, లేకున్నా ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ, అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తాం. ఇటీవల మృతి చెందిన కసిరెడ్డి గోపాల్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన కాకాణి.

## కొండపల్లి రైల్వేస్టేషన్ అభివృద్ధికి అడుగులు..

ఎమ్మెల్యే వసంత!



**కొండపల్లి:(అక్టోబర్ 27 ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు):** ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేస్తూ... కొండపల్లి మున్సిపాలిటీతో పాటు మైలవరం నియోజకవర్గంలోని పలు గ్రామాల ప్రజల చిరకాల వాంఛ తీరబోతోందని,ఎట్టకేలకు కొండపల్లి రైల్వే స్టేషన్ అభివృద్ధికి రైల్వే శాఖ పచ్చజెండా ఊపిందన్నారు.ఈ విషయాన్ని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ (జీఎం) సంజయ్ కుమార్ శ్రీవాస్తవ తెలిపారని,కొండపల్లి రైల్వేస్టేషన్ అభివృద్ధికి అడుగులు పడటం శుభ పరిణామం అన్నారు.అలాగే అభివృద్ధి చర్యలలో భాగంగా ప్లాట్‌ఫారమ్ విస్తరణ, ఎత్తు పెంపు ప్రతిపాదనకు దక్షిణ మధ్య రైల్వే అంబ్రెల్లా వర్క్స్ 2024-25లో ఆమోదం లభించిందని,త్వరలోనే పనులు ప్రారంభం కానున్నాయన్నారు. అమృత్ స్టేషన్ పథకం కింద కొండపల్లి స్టేషన్ అభివృద్ధి తర్వాత దశలో పరిగణనలోకి తీసుకుంటామని కూడా పేర్కొన్నారు. కొండపల్లి స్టేషనులో ఫ్లాట్ ఫామ్ సక్రమంగా లేక ప్రయాణికులు ఎన్నో అవస్థలు పడుతున్నారని,ఈ అభివృద్ధి పనులతో ఆ ఇబ్బందులు అన్నీ తొలగిపోనున్నాయన్నారు.అలాగే ఇందుకు సహకరించిన విజయవాడ పార్లమెంట్ సభ్యులు ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)కి, దక్షిణ మధ్య రైల్వే జీఎం శ్రీ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ కి ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కి హృదయపూర్వక ధన్యవాదాలని ఎమ్మెల్యే వసంత తెలిపారు.

## మొంథా తుఫాన్ నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

: ఎమ్మెల్యే వేగేశన



**బాపట్ల అక్టోబర్ 27 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం అక్టోబర్ 28 నాటికి మొంథా తుఫానుగా మారే అవకాశం ఉందని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు తెలిపారు. ఈ తుఫాన్ అక్టోబర్ 28 సాయంత్రం లేదా రాత్రి మచిలీపట్నం కాకినాడ మధ్య తీరాన్ని దాటవచ్చని తెలిపారు. 27 నుండి 29 తేదీల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రభుత్వ యంత్రాంగం సిద్ధంగా ఉండాలని సూచించారు. ప్రజల ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రదేశాలకు తరలించాలని ఆదేశించారు .బాపట్ల నియోజకవర్గంలోని బీచ్‌లను తాత్కాలికంగా మూసి వేసామన్నారు, మత్స్యకారులు వేటకు వెళ్లరాదని, ఇప్పటికే వెళ్ళిన వారు తక్షణం తీరానికి చేరుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఆరోగ్య శాఖ ప్రత్యేక వైద్య బృందాలను ఏర్పాటు చేయాలని, ప్రజలకు అన్ని రకాల సేవలు అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు.

## మంత్రి రాంప్రసాద్ రెడ్డిగారి ఆదేశాల మేరకు బాధిత కుటుంబాన్నీ పరామర్శించిన

లక్కీరెడ్డిపల్లి మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు యనమల మదన్ మోహన్




**లక్కిరెడ్డపల్లి అక్టోబర్ 27 (ప్రజా జ్యోతి)** లక్కిరెడ్డిపల్లి మండలంలోని అనంతపురం పంచాయతీ ఈడిగపల్లి కి చెందిన మైనర్ బాలికపై ఇద్దరు యువకులు హత్యాచారయత్నానికి పాల్పడంతో ఆ కుటుంబాన్ని సోమవారం లక్కీరెడ్డి పల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మదన్ మోహన్ గారు ఆ కుటుంబాన్ని పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రవాణా యువజన క్రీడా శాఖామంత్రి మండీపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి ఆదేశాల మేరకు మైనర్ బాలికపై హత్యాచారయత్నానికి పాల్పడిన వారిని కఠిన చర్య తప్పవని హెచ్చరించారు. మైనర్ బాలిక పట్ల హత్యాచారాలకు పాల్పడిన వారి పై కఠిన చర్యలు తప్పవని వారు అన్నారు .ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూస్తామన్నారు. ఆ కుటుంబానికి అన్ని విధాల ఆదుకుంటామన్నారు.

## బొలెరో వాహనం డి మహిళా మృతి



**నందవరం అక్టోబర్ 27(ప్రజా జ్యోతి ):** హాలహర్వి గ్రామంలో ఆర్టీసీ బస్టాండ్ దగ్గర 167 పై ఈరోజు ఉదయం 5 గంటలకు హాలహర్వి గ్రామానికి చెందిన గువ్వల రత్నమ్మ,(65) బహిర్భూమికి వెళ్లి తిరిగి వస్తుండగా మంత్రాలయం వైపు కు వెళ్తున్న బొలెరో వాహనం 9865 ను డ్రైవరు అతివేగంగా అజాగ్రత్తగా నిర్లక్ష్యంగా నడుపుకుంటూ వచ్చి వేగాన్ని అదుపు చేసుకోలేక ఢీకొట్టగా రోడ్డుపై పడి గువ్వల రత్నమ్మకు తలకు శరీరానికి బలమైన రక్త గాయాలు అయ్యి ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఈరోజు ఉదయం చనిపోయిందని తన కొడుకు గువ్వల శాంతిరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ఎక్కడ విపత్తు జరిగిన తెలుగు తమ్ముళ్లు ప్రజలకు అండగా ఉండి సేవలందించండి

రాజంపేట నియోజకవర్గం ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు





**రాజంపేట అక్టోబర్ 27 (ప్రజా జ్యోతి)** మొంతా తుఫాను ముగిసే వరకు మండల అధ్యక్షులు క్లస్టర్ ఇంచార్జ్ లు బూత్ ఇన్చార్జులు గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండాలి .అధికారులతో సమన్వయం చేసుకొని ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ సహాయక చర్యల్లో పాల్గొనాలి. ప్రజలకు ఇబ్బంది లేకుండా తుఫాను సహాయక చర్యల్లో పాల్గొనేలా తెలుగు తమ్ముళ్ల కు దిశా నిర్దేశం మండల కమిటీలు అనుబంధ కమిటీలు త్వరగా పూర్తి చేయండి.ప్రతి మండలం నందు ప్రజలకు నాయకులు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించండి.పార్టీలో వర్గ విభేదాలు పక్కన పెట్టి అందరూ కలసిమెలసి పనిచేసే ఏకతాటిపై నడవాలి.పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠినమైన చర్యలు తప్పవుచెరువులు నిండుకుండలా ఉండటంతో అవి పొంగి పొర్లి ప్రవహించేటప్పుడు వాగులు వంకలు రోడ్లు దాటవద్దు తీరం దాటే సమయంలో బలమైన ఈదురు గాలులతో కూడిన వర్షం కురుస్తున్నప్పుడు ప్రజలు ఇండ్లలో నుంచి బయటికి రావద్దు ప్రజా భద్రతే లక్ష్యంగా సేవలు అందించాలి.చంద్ర బాబు స్ఫూర్తితో తుఫాన్ ప్రభావిత ప్రాంతాలలో ప్రజలను అప్రమత్తం చెయ్యాలి.

## లిబుగ్గలపల్లెలో వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సంతకాల సేకరణ...



**చింతకొమ్మదిన్నె అక్టోబర్ 27 (ప్రజాజ్యోతి న్యూస్)** కమలాపురం నియోజకవర్గంలోని చింతకొమ్మదిన్నె మండలం బుగ్గలపల్లె గ్రామంలో వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సోమవారం విస్తృతంగా సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ప్రజల్లో అవగాహన పెంపొందించడం, ప్రభుత్వ విధానాలపై చైతన్యం కల్పించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని నిర్వాహకులు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఈ ఉద్యమంలో భాగంగా ప్రజల సంతకాల ద్వారా ప్రభుత్వానికి తమ నిరసనను తెలియజేస్తున్నామని, ప్రజా వైద్య సేవలను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పరిశీలకులు రామచంద్ర యాదవ్, మండల కన్వీనర్ గూడా ప్రభాకర్ రెడ్డి, ఎంసీటీసీ సభ్యుడు మునెయ్య, సర్పంచ్ నాగముని, నియోజకవర్గ వాలంటరీ విభాగం అధ్యక్షుడు గూడా సదానంద రెడ్డి, మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు. గ్రామస్థులు, మహిళలు, యువత పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## బాపట్ల పురపాలక సంఘం పూర్తి సన్నద్ధం మునిసిపల్ కమిషనర్



**బాపట్ల అక్టోబర్ 27 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** మొంతా తుఫాన్ ప్రభావంతో గాలులు, వర్షాలు అధికంగా ఉండే అవకాశం నేపథ్యంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సమగ్ర సన్నాహాలు చేపట్టామని మునిసిపల్ కమిషనర్ జి. రఘునాథరెడ్డి తెలిపారు. సోమవారం పట్టణంలోని లోతట్టు ప్రాంతాలను పరిశీలించిన ఆయన, వాతావరణ శాఖ సూచనల మేరకు చెట్లు, చెట్ల కొమ్మలు రోడ్లపై పడినప్పుడు వెంటనే తొలగించేందుకు అవసరమైన యంత్రాలు సిద్ధంగా ఉంచినట్లు పేర్కొన్నారు.ప్రతి సచివాలయ పరిధిలో ప్రత్యేక సిబ్బందిని విధుల్లోకి నియమించామని, ప్రజలు ఎటువంటి అత్యవసర పరిస్థితులలోనైనా పురపాలక కార్యాలయం లేదా ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌కి సమాచారం ఇవ్వాలని ఆయన సూచించారు.అత్యవసర పరిస్థితులు తప్ప ప్రజలు గృహాల నుండి బయటకు రాకూడదని కమిషనర్ విజ్ఞప్తి చేశారు. తుఫాన్ సమయంలో త్రాగునీటి సరఫరా అంతరాయం లేకుండా ట్యాంకర్లు సిద్ధంగా ఉంచామని, అవసరమైతే వినియోగించేందుకు జెసిబిలు కూడా సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. అదేవిధంగా పట్టణంలో పునరావాస కేంద్రాలను గుర్తించి సిద్ధంగా ఉంచామని రఘునాథరెడ్డి పేర్కొన్నారు. అనంతరం పునరావస కేంద్రాలను పరిశీలించారు

## మొంథా తుఫాన్ నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండండి

– ఆర్డీవో చంద్రమోహన్




**బద్వేల్ అక్టోబర్ 27 (ప్రజా జ్యోతి న్యూస్)** మొంథా తుఫాన్ ప్రభావం దృష్ట్యా ప్రజల భద్రత అత్యంత ప్రాధాన్యమని ఆర్డీవో చంద్రమోహన్ అన్నారు. సోమవారం నాడు ఆర్డీవో కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ తుఫాన్ పరిస్థితులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అధికారుల సూచనలను తప్పనిసరిగా పాటించాలన్నారు సోషల్ మీడియా లేదా ఇతర మార్గాల్లో వచ్చే తప్పుడు వార్తలు, పుకార్లను నమ్మవద్దన్నారు బద్వేల్ డివిజన్ పరిధిలోని ప్రతి మండలానికి ఒక స్పెషల్ ఆఫీసర్ ను నియమించామన్నారు గతంలో కురిసిన వర్షాలను దృష్టిలో పెట్టుకొని పోలీస్ రెవెన్యూ ఇరిగేషన్ అన్ని శాఖల అధికారులను అప్రమత్తం చేయడం జరిగిందన్నారు అత్యవసరమైతే తప్ప ప్రజలు ఎవరు బయటకు రావద్దన్నారు ప్రజల ఇబ్బంది పడకుండా ఆర్డీవో కార్యాలయం నందు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామన్నారు బద్వేల్ రెవెన్యూ డివిజన్ గ్రామాలలోని ప్రజలు పాతబడిన మట్టి మిద్దెలలో నివాసం లేకుండా, నూతన భవనాలలో లేదంటే పునరావాస కేంద్రాలలో సురక్షితంగా ఉండాలని తమ గ్రామాల కు సమీపంలోని వంకల దగ్గరకు వెళ్ళరాదని, వాగులను దాటరాదని, చెరువులు, కుంటల సమీపానికి వెళ్ళవద్దని సూచించారు. ఈ సమావేశంలో ఆర్డీవో తో పాటు మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్బీకే సిబ్బంది రైతులకు అందుబాటులో ఉండాలి

**రామపురం అక్టోబర్ 27 ప్రజా జ్యోతి** గ్రామాల్లోని ఆర్ బి కే సిబ్బంది రైతులకు అందుబాటులో ఉండాలని మండల వ్యవసాయ అధికారి నాగమణి సోమవారం తన కార్యాలయంలో గ్రామాల్లోని రైతు సేవ కేంద్రం సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు .మొంథా తుఫాన్ కారణంగా మండలంలో కురుస్తున్న వర్షాలకు రైతులు ఎక్కువగా నష్టపోకుండా ఉండడానికి రైతు సేవ కేంద్రం సిబ్బంది మూడు రోజుల పాటు గ్రామాలలో రైతులకు అందుబాటులో ఉండాలన్నారు. పంట నష్టం వాటిలితే అంచనా వేసి నివేదిక ఇవ్వాలని పంటలకు ఎక్కువ నష్టం వాటిల్లకుండా సూచనలు సలహాలు ఇవ్వాలన్నారు. వరి పంట సాగు చేసిన రైతులు పొలంలో నీరు ఎక్కువగా నిల్వ ఉండకుండా కాలువ ద్వారా బయటికి పోయే విధంగా ఏర్పాటు చేయాలని సూచించాలి. వెన్నుతో ఉన్న పంటను వరి వెనులన్నీ గుంపులుగా నిలబెట్టి కట్టడం 50 గ్రాముల ఉప్పును ఒక లీటర్ నీటితో కలిపి పిచికారి చేయాలని రైతులకు సూచించాలని ఆదేశాలు ఇచ్చారు. గ్రామాలలో పంటలకు ఎలాంటి నష్టం వాటిల్లిన మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ 9441636606 కు సమాచారం అందజేయాలన్నారు. రైతులకు వాట్సాప్ గ్రూపుల ద్వారా వర్షాలు తగ్గేవరకు వరి కోత పనులను వాయిదా వేసుకోవాలని తెలియజేయలన్నారు. పంట నష్టం తగ్గించడానికి ఎప్పటికప్పుడు పై స్థాయి అధికారుల నుండి వచ్చే సూచనలు రైతులకు తెలియజేయలన్నారు.

## అనారోగ్య బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందించిన నియోజకవర్గ టిడిపి యువ నాయకులు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి



**రాయచోటి అక్టోబర్ 27 ప్రజా జ్యోతి** నియోజకవర్గం లోని పలు గ్రామాల ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 51 మందికి మంజూరైన 51 లక్షల రూపాయల చెక్కులను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి "మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిగారి ఆదేశాల మేరకు వారి సోదరులు మరియు టీడీపీ నాయకులు డాక్టర్ శ్రీ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి గారి చేతుల మీదుగా బాధిత కుటుంబాలకు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా బాధిత కుటుంబాలు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుగారికి, మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిగారికి, టీడీపీ నాయకులు "మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి" గారికి ప్రత్యేకంగా ధన్యవాదములు తెలియజేశారు.

## మొంథా తుపాను నేపథ్యంలో తుపాను బాధిత ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి



**రాయచోటి అక్టోబర్ 27 (ప్రజా జ్యోతి)** మొంథా తుపాను నేపథ్యంలో తుపాను బాధిత ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాగే వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు అవసరమైన ప్రాంతాల్లో ముందస్తు జాగ్రత్త చర్యలు, సహాయ, పునరావాస చర్యల్లో ప్రజలకు అండగా ఉండాలని పిలుపునిచ్చారు. బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం ప్రభావంతో, లిరెండు రోజులు మన అన్నమయ్య జిల్లా లో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో, ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, వారి భద్రతకు ప్రభుత్వ అధికారులు అధిక ప్రాధాన్యత నిస్తూ అప్రమత్తంగా వ్యవహరించాలని.. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి, ప్రజల భద్రత కోసం ముందస్తు రక్షణ చర్యలు చేపట్టాలని ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజల కోసం తక్షణమే పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి, వారికి అవసరమైన సహాయాన్ని అందించి ఆదుకోవాలని కోరారు.ప్రజలు తప్పనిసరిగా కొన్ని అత్యవసర జాగ్రత్తలు పాటించాలి.లోతట్టు ప్రాంతాల ప్రజలు ఏమాత్రం ఆలస్యం చేయకుండా, వెంటనే సురక్షితమైన ఎత్తైన ప్రదేశాలకు తరలి వెళ్లాలి.వాగులు, వంకలు, నదులు ఉధృతంగా ప్రవహించేటప్పుడు వాటిని దాటే సాహసం అస్సలు చేయవద్దు.పాత మరియు శిథిలావస్థలో ఉన్న భవనాలు, గోడలకు దూరంగా ఉంటూ సురక్షిత ప్రాంతంలో ఉండండి.ఎలక్ట్రిక్ స్తంభాలు, తెగిపడిన విద్యుత్ తీగలను తాకవద్దు. ఇంట్లోకి నీరు వస్తే వెంటనే మెయిన్ స్విచ్ ఆఫ్ చేయండి.తగినంత త్రాగునీరు, మందులు, టార్చ్ లైట్లు, కొవ్వొత్తులు, పొడి ఆహారం వంటి అత్యవసర వస్తువులను సిద్ధంగా ఉంచుకోవాలి.వర్షంలో లేదా వరద నీటి దగ్గర పిల్లలు ఆడకుండా చూసుకోవాలి.

## నూతన ఎస్సైగా తిమ్మారెడ్డి బాధ్యతలు




**నందవరం అక్టోబర్ 27(ప్రజా జ్యోతి):** మండలంలో ఎస్సై కేశవ్ బదిలీలో భాగంగా మండలానికి నూతనంగా సోమవారం ఎస్సై తిమ్మారెడ్డి నందవరం పోలీస్ స్టేషన్ లో బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపడతామని అలాగే ఫ్రెండ్లీ పోలీస్ విధానాన్ని అమలులో తీసుకొస్తామని ఎస్సై తిమ్మారెడ్డి తెలిపారు.

## రూ.73.00 లక్షల రూపాయల నిధులతో కాటమయకుంట నుండి రాజులపల్లె వరకు నిర్మిస్తున్న బీటీ రోడ్డును పరిశీలించిన

టిడిపి యువ నాయకులు మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి



**రాయచోటి అక్టోబర్ 27 (ప్రజా జ్యోతి)** రాయచోటి నియోజకవర్గ రూరల్ కాటిమాయకుంట గ్రామం నందు కాటిమాయకుంట రోడ్డు నుండి హరిజనవాడ మీదుగా రాజులపల్లి వరకు నిర్మిస్తున్న తారు రోడ్డును పరిశీలించి తగు జాగ్రత్తలు చెప్పిన రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి సోదరుడు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాలలోని రోడ్లను రాజీ పడకుండా నాణ్యతతో నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీఐఐసీ డైరెక్టర్ కొండా భాస్కర్ రెడ్డి టిడిపి సీనియర్ నాయకులు గాజుల ఖాదరభాష,అజాసలిఖాన్,దేవర ప్రభాకర, సురేష్ రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, గుట్టపల్లి కిషోర్, రఘునాధ, కుమార, రవిశంకర మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను సంతృప్తి స్థాయిలో పరిష్కరించండి

బియాండ్ ఎస్.ఎల్.ఎ లోకి వెళ్లకుండా ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలను పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

అర్జీదారులకు స్నాక్స్, వాటర్ బాటిల్స్, మరియు టీ సౌకర్యాలను కల్పించిన జిల్లా కలెక్టర్



**రాయచోటి, అక్టోబర్ 27 (ప్రజా జ్యోతి)** ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి సంతృప్తి స్థాయిలో వేగవంతంగా, నాణ్యతతో, బియాండ్ ఎస్ఎల్ఎలోకి వెళ్లకుండా ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం రాయచోటి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రసెల్ సిస్టం- పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటికే పెండింగ్లో ఉన్న బియాండ్ ఎస్.ఎల్.ఏ. దరఖాస్తులపై వెంటనే చర్యలు తీసుకుని పరిష్కరించాలన్నారు. ముఖ్యంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే ప్రతి అర్జీని నిర్ణీత సమయంలోగా పూర్తి చేయాలన్నారు.

# పలు హాస్టల్‌లో ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్సీ కమిషన్ చైర్మన్ కె.ఎస్. జవహర్




**తాళ్లపూడి/రాజమహేంద్రవరం,అక్టోబర్ 27, ప్రజాజ్యోతి న్యూస్** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్, మాజీ మంత్రి కె.ఎస్. జవహర్ రాజమహేంద్రవరం లో పలు హాస్టల్స్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ తనిఖీలో బాయ్స్ హాస్టల్లో అత్యంత ఆందోళనకర విషయాన్ని ఆయన గమనించారు. హాస్టల్‌లో భద్రతా సిబ్బంది లేకపోవడం వల్ల అక్కడ వేరే వ్యక్తులు ఉంటూ అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్నట్లు గుర్తించి దీనిపై తక్షణమే పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు ఆయన ప్రకటించారు. అక్కడ విద్యార్థులతో మాట్లాడి వారు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను తెలుసుకున్నారు. పాతబడిన భవనం, త్రాగునీరు విద్యుత్ సౌకర్యాల లోపం, ఆహార నాణ్యత తగ్గిపోవడం వంటి అంశాలను ఆయన గుర్తించారు.ఇక విద్యార్థులు పడుకోవడానికి సరైన మంచాలు లేకపోవడం, హాస్టల్ పరిసర ప్రాంతాల్లో చెత్త పెరిగి దుర్వాసన వ్యాపించడం వంటి అనేక సమస్యలు కూడా ఆయన దృష్టికి వచ్చాయి.ఈ పరిస్థితులపై సంబంధిత అధికారులను వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించిన ఎస్సీ కమిషన్ చైర్మన్ జవహర్ , విద్యార్థులకు మెరుగైన సదుపాయాలు, పరిశుభ్రమైన మరియు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించాలని స్పష్టం చేశారు

# అత్యవసర పనులు తప్ప ప్రజలు ఇంట్లోనే ఉండాలి

: కలెక్టర్,ఎమ్మెల్యే

**బాపట్ల అక్టోబర్ 27 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** రాబోయే రెండు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అత్యవసర పనులు ఉంటే తప్ప ప్రజలు బయటకు రావొద్దని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ సూచించారు. సోమవారం కలెక్టర్ చీరాల ఎమ్మెల్యే మాల కొండయ్య తో కలిసి చీరాల నియోజకవర్గంలో పర్యటించారు వారి వెంట మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు కలిశారు అనంతరం మున్సిపల్ కార్యాలయం, రోశయ్య కాలనీ పునరావాస కేంద్రం, పట్టణ ఆరోగ్య కేంద్రం, రేషన్ షాప్‌లను పరిశీలించారు.ప్రజల భద్రత కోసం లోతట్టు ప్రాంతాల వారికి అన్ని సదుపాయాలతో పునరావాస కేంద్రాలు సిద్ధం చేశామని, గర్భిణీ స్త్రీలు, వృద్ధులు, పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులకు ఆదేశించామని కలెక్టర్ తెలిపారు.చీరాల పట్టణం రెడ్ అలర్ట్‌లో ఉందని, తుఫాను ప్రభావం తీవ్రంగా ఉండవచ్చని కలెక్టర్ హెచ్చరించారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి, ప్రభుత్వానికి సహకరించాలని సూచించారు .ఎమ్మెల్యే మాల కొండయ్య మాట్లాడుతూ ప్రజల భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయి చర్యలు తీసుకుంటోందని తెలిపారు.కలెక్టర్‌తో ఆర్డీవో చంద్రశేఖర్ నాయుడు, మున్సిపల్ కమిషనర్ మహ్మద్ రసీద్, తహసీల్దార్ గోపీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసిన వైఎస్ఆర్సిపి జిల్లా రైతు విభాగ కార్యదర్శిగా నియమితులైన పంగా చెన్న కృష్ణారెడ్డి

**గోపవరం అక్టోబర్ 27 (ప్రజా జ్యోతి న్యూస్)** సోమవారం నాడు .వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి ఆదేశాలమేరకు పంగ చెన్నకృష్ణారెడ్డి వైఎస్ఆర్సిపి జిల్లా రైతు విభాగ కార్యదర్శిగా నియమితులైన సందర్భంగా ఈ రోజు బద్వేల్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ దాసరి సుధా గారిని మర్యాద పూర్వకంగా పార్టీ కార్యాలయం లో కలవడం జరిగింది. ఎమ్మెల్యే గారికి ఆయన శాలువా బహుకరించారు. తర్వాత పంగ చెన్న కృష్ణారెడ్డి మాట్లాడుతూ నాకు ఈ పదవి రావడానికి మన ఎమ్మెల్యే డాక్టర్ దాసరి సుధా గారికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను అన్నారు. అలాగే ఈ పదవి నాకొచ్చినందుకు నాకు మరింత బాధ్యత పెరిగింది. ఇకనుండి పార్టీ బలోపేతం కోసం మరింత కృషి చేస్తాను. రైతుల సమస్యలు ఏవైనా ఎదురైతే వాటిని వెంటనే గమనించి, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్తాను. నాకు ఈ బాధ్యతను ఇవ్వడంలో ప్రధాన కారణమైన గౌరవనీయ ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి గారి కి పార్టీ జిల్లా అధ్యక్షుడు పోచంరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి గారి కి మున్సిపల్ చైర్ పర్సన్ వాకమల రాజగోపాల్ రెడ్డి గారి కి నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను అని ఆయన అన్నారు.



# భారీ వర్షాల నేపథ్యంలో నియోజకవర్గ రైతులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**గుంటిమడుగు పెద్ద చెరువుకు గండి పడడంతో తక్షణ మరమ్మత్తు పనులను పరిశీలించిన లక్ష్మీ ప్రసాద్ రెడ్డి**

**రాయచోటి అక్టోబర్ 27 (ప్రజా జ్యోతి)** రాయచోటి నియోజకవర్గ రూరల్ కాటిమాయకుంట పంచాయతీ, గుంటిమడుగు గ్రామం నందు భారీ వర్షాల వల్ల గ్రామంలోనే పెద్ద చెరువు గోలాన్ చెరువుకు భారీ గండి పడటంతో వర్షంలోనూ చెరువు దగ్గరకు వచ్చి సహాయక చర్యలను పరిశీలించి తగు జాగ్రత్తలు చెప్పిన రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి సోదరుడు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ లోతట్టు ప్రాంతాల ప్రజల అప్రమత్తం గా ఉండాలి అని కోరారు.సహాయక చర్యలను పరిశీలించిన వారిలో ఏపీఐఐసీ డైరెక్టర్ కొండా భాస్కర్ రెడ్డి టిడిపి సీనియర్ నాయకులు గాజుల ఖాదరభాష, అజాసలిఖాన్, సురేష్ రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, గుట్టపల్లి కిషోర్, రఘునాధ, రవిశంకర మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.





## అంగన్వాడి కార్యకర్త ఆయా పోస్టులకు దరఖాస్తులు స్వీకరణ

**పాలకొల్లు ఐసిడిఎస్ పరిధిలో 10 ఖాళీలు**


**పోడూరు, ప్రజా జ్యోతి (పశ్చిమ గోదావరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్) , అక్టోబర్ 27:** జిల్లా మహిళాభివృద్ధి,శిశు సంక్షేమ సాధికారిత అధికారిణి ఉత్తర్వులను ప్రకారం పాలకొల్లు ఐసిడిఎస్ పరిధిలో పది అంగన్వాడి పోస్టులకు గాను సిడిపిఓ ఎం. ఉమ సోమవారం నోటిఫికేషన్ విడుదల చేస్తూ, పోస్టుల వివరాలు తెలియజేశారు. పాలకొల్లు పట్టణ పరిధిలో దేవునితోట ( సహాయకురాలు- బీసీ - డి ), మండలంలోని దగ్గులూరు పరిధిలో కందపెరదు ( సహాయకురాలు - ఓపెన్ కేటగిరి), పోడూరు మండలంలోని వద్దిపర్రు పరిధిలో( అంగన్వాడీ కార్యకర్త- ఓసి), వేడంగి (సహాయకురాలు - ఈ డబ్ల్యూ ఎస్ ), పెనుమదం (సహాయకురాలు - ఓసి ), వేడంగి ( సహాయకురాలు- బీసీ -ఏ ), యలమంచిలి మండలంలోని పెనుమర్రు-2 పరిధిలో ( సహాయకురాలు- ఎస్సీ గ్రూపు -2), పెదలంక-2 పరిధిలో ( సహాయకురాలు - ఎస్సీ గ్రూప్-3), చించినాడ -4 పరిధిలో ( సహాయకురాలు -ఎస్సీ గ్రూప్-3), ఆర్యపేట-1 పరిధిలో ( సహాయకురాలు -ఎస్సీ గ్రూప్-3) తదితర ఖాళీ పోస్టులను భర్తీ చేయనున్నట్లు, వీటికి సంబంధించి మంగళవారం నుండి నవంబర్ 5వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని సిడిపిఓ ఎం. ఉమ మీడియాకు వెల్లడించారు. ఆయా పోస్టుల పరిధిలో స్థానికులైన మహిళలు మాత్రమే అర్హులని,1 జూలై 2025 తేదీ నాటికి 21 ఏళ్లు నిండి 35 సంవత్సరముల లోపు వయసు ఉండాలన్నారు. కనీస విద్యార్హత 10వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలి. పూర్తి వివరాలకు పాలకొల్లు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయాన్ని సంప్రదించాలని సిడిపిఓ ఉమా మీడియా ద్వారా విజ్ఞప్తి చేశారు.

## పాత శివాలయములో ఆకాశ ద్వీపానికి అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు.....

**చాగలమర్రి , అక్టోబర్ 27( ప్రజా జ్యోతి న్యూస్ )** నంద్యాల జిల్లా చాగలమర్రి పట్టణములో శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక మొదటి సోమవారం సంధర్భంగా ఆలయ చైర్మన్ వీరం రెడ్డి విజయ భాస్కర్ రెడ్డి చేతులమీదుగా ఆకాశ దీపం వెలిగించారు.ఆకాశ దీపం వెలిగించడానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని రామలింగేశ్వర స్వామి దర్శనం చేసుకున్నారు.అదే విధంగా కార్తీక సోమవారం సందర్భంగా శివ పార్వతుల పల్లకి సేవ నిర్వహించారు.పూజ అనంతరం ప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వీరంరెడ్డి విజయ భాస్కర్ రెడ్డి , కమిటీ సభ్యులు , ఆలయ పూజారి రుమాళ్ళ నాగభూషణం , విశేష పూజారి శివప్రసాద్ , భక్తులు , తదితరులు పాల్గొన్నారు.

## మైనర్ బాలికపై అత్యాచార యత్నం ఇద్దరిపై పోక్సో కేసు నమోదు



**లక్కిరెడ్డిపల్లి అక్టోబర్ 27 (ప్రజా జ్యోతి)** అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డిపల్లి మండలం అనంతపురం గ్రామం ఈడిగపల్లిలో మైనర్ బాలికపై అత్యాచార యత్నానికి పాల్పడిన శివ, నాగేంద్రలపై పోక్సో కేసు నమోదు అయిందని ఎస్ఐ రవీంద్రబాబు తెలిపారు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో లోపలికి చొరబడి దాడికి ప్రయత్నించగా, స్థానికులు వారిని పట్టుకుని దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. బాధిత బాలికను వైద్య పరీక్షల నిమిత్తం రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## మొంథా తుపానును ఎదుర్కొనేందుకు తెలుగుదేశం పార్టీ మండలగ్రామ కార్యకర్తలు నాయకులు సిద్ధంగా ఉండాలి

**తెలుగుదేశంపార్టీ మండల క్లస్టర్ కో కన్వీనర్ కసినేని మహేంద్ర**



**రాయచోటి అక్టోబర్ 27 ప్రజా జ్యోతి** మొంథా తుపానును ఎదుర్కొనేందుకు తెలుగుదేశం పార్టీ మండల, గ్రామ కార్యకర్తలు , నాయకులు సిద్ధంగా ఉండాలి అని తెలుగుదేశంపార్టీ మండల క్లస్టర్ కో కన్వీనర్ కసినేని మహేంద్ర పిలుపునిచ్చారు.ప్రభావిత ప్రాంతాల్లో ప్రభుత్వ యంత్రాంగాతో కలిసి ప్రజలను అప్రమత్తం చేయండి.ప్రాణ నష్టం సంభవించకుండా రక్షణ చర్యలు తీసుకోవాలి.తుపాను ప్రభావిత ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించండి.

## నీట మునిగిన పంట పొలాలను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే గంగుల నాని........



**చాగలమర్రి అక్టోబర్ 27 ప్రజా జ్యోతి న్యూస్** చాగలమర్రి మండలం, డి. వనిపెంట గ్రామ సమీపం వద్ద తెలుగంగ ప్రధాన కాలువకు గత 2 రోజుల క్రితం గండి పడి 80 ఎకరాల పంట పొలాలు నీట మునిగాయి. విషయం తెలుసుకొన్న మాజీ శాసనసభ్యులు శ్రీ గంగుల బ్రిజేంద్ర రెడ్డి గండి పడిన ప్రాంతాన్ని పరిశీలించి మరియు నష్టపోయిన రైతులను పరామర్శించి తదనంతరం నష్టపోయిన రైతులకు సంబంధిత అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లి తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. వారి వెంట వైయస్సార్సీపి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ ఉమా మహేశ్వర ఆలయంలో కార్తీకమాస శోభ

**- ఆలయానికి తరలివచ్చిన భక్తజనం**

**- శివోహం అంటూ మారుమ్రోగిన ఆలయ ప్రాంగణం**




**ఆమదాలవలస , ప్రజా జ్యోతి న్యూస్:** ఆమదాలవలస మున్సిపాలిటీ పరిధిలో గేదెలవాని పేట జంక్షన్ వద్ద వెలసియున్న శ్రీ ఉమా మహేశ్వర ఆలయంలో కార్తీకమాస శోభ నెలకొంది. కార్తీక మాస మొదటి సోమవారాన్ని పురస్కరించుకుని బంకుపల్లి దుర్గా శ్రీనివాస్ శర్మ గురుస్వామి ఆధ్వర్యంలో ముందుగా రాత్రి సుమారు ఒంటిగంట సమయంలో శివ మాల ధరించిన స్వాములతో పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం పరమేశ్వరునికి వేద మంత్రోర్చనలతో ప్రత్యేక అభిషేకాలు ,పూజలు చేశారు. స్వామివారిని దర్శించుకునేందుకు వేకువజాము నుండి భక్తులు ఆలయ ప్రాంగణం చేరుకున్నారు. భక్తుల తాకిడితో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. దర్శనం అనంతరం దీపదానం ,చాలిగ్రహ దానాలు సమర్పించారు.

# ప్రజల కు తుఫాన్ హెచ్చరికలు జారీ చేసిన రూరల్ సీఐ మురళీధర్ రెడ్డి

**ఆళ్లగడ్డ అక్టోబర్ 27 ప్రజా జ్యోతి న్యూస్** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి ప్రభావంతో రానున్న మూడు రోజులపాటు జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు, తుఫాన్ ఈదురు గాలుల ప్రభావం అధికంగా ఉంటుందని ప్రభుత్వం ఎల్లో అలెర్ట్ హెచ్చరికలు జారీ చేయడం జరిగిందని కావున ఉన్నందున ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ఆళ్లగడ్డ రూరల్ సీ.ఐ మురళీధర్ రెడ్డి సూచించారు. వాతావరణ శాఖ హెచ్చరికల ప్రకారం నేటి నుండి 29వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా భారీవర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. ముఖ్యంగా 28వ తేదీ అర్ధరాత్రి లేదా 29వ తెల్లవారుజామున తుఫాన్ తీరం దాటే అవకాశం ఉందని ఆమె పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపడుతోందని ఆయన వెల్లడించారు. ఆళ్లగడ్డ రూరల్ పోలీస్ సర్కిల్ పరిధిలోని ఆళ్లగడ్డ, చాగలమర్రి, ఉయ్యాలవాడ, దొర్నిపాడు మండలాలలోని ప్రజలందరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా పురాతన ఇండ్లు , మట్టి మిద్దెలు , పూరి గుడిసెల్లో నివసించే వారు సురక్షిత ప్రాంతాలలో తల దాచుకోవాలని సీఐ మురళీధర్ రెడ్డి సూచించారు. వాగులు, చెరువులు, చెట్లు, తీర ప్రాంతాలకు దూరంగా ఉండాలన్నారు. తెలుగుగంగ, వాగులు, వంకలు, చెరువులలో చేపల వేటకు వెళ్లే మత్స్యకారులు చేపల వేటకు కూడా వెళ్లరాదని సూచించారు. ప్రజలు అత్యవసరమైతే తప్ప ఎవరూ ఇళ్ల నుండి బయటికి వెళ్లరాదని సి.ఐ మురళీధర్ రెడ్డి స్పష్టం చేశారు. ఏదైనా సమస్య తలెత్తిన పక్షంలో తక్షణమే స్థానిక అధికారులకు సమాచారం ఇవ్వాలని, ప్రజల ప్రాణ-ఆస్తి నష్టం జరగకుండా అధికారులు నిరంతరం ప్రజలతో పర్యవేక్షణలో ఉంటారని సిఐ మురళీధర్ రెడ్డి వివరించారు.




# బీసీ కళాశాల హాస్టల్ లో వార్డెన్ నిర్లక్ష్యం వల్ల ఆమడ దూరంలో విద్యార్థుల మౌలిక వసతులు

**బద్వేల్ అక్టోబర్ 27 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేలు నియోజకవర్గం లోని పోరుమామిల్ల బీసీ కళాశాల హాస్టల్ విద్యార్థుల సమస్యలపై బద్వేలు పట్టణంలోని బీసీ హాస్టల్లో సందర్శనకు వచ్చిన కడప జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి గారికి అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ కడప జిల్లా అధ్యక్షులు పెద్దుల్లపల్లి ప్రభాకర్ వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..,.. బద్వేలు నియోజకవర్గంలోని పోరుమామిళ్ల పట్టణంలో బిసి కళాశాల హాస్టలులో విద్యార్థులకు మెనూ సక్రమంగా ఇవ్వడం లేదని హాస్టల్ తెరచి ఐదు నెలల పూర్తవుతున్న కేవలం రెండు, మూడు సార్లు మాత్రమే గుడ్లు విద్యార్థులకు ఇచ్చారని చికెన్ కూడా తగిన మోతాదులో విద్యార్థులకు ఇవ్వడం లేదని ఆయన అన్నారు. హాస్టల్లో వంట మనిషిగా పనిచేస్తున్న వ్యక్తి విద్యార్థులను బెదిరిస్తూ మేము ఏది పెడితే అది తినాలి అంటూ బెదిరిస్తున్నారు. వాచ్మెన్ గా ఉండాల్సిన వ్యక్తి అసిస్టెంట్ ని పెట్టి అతను కూడా విద్యార్థులను వారికి ఇష్టం వచ్చిన రీతిలో మాట్లాడుతూ విద్యార్థులను నీచంగా చూస్తున్నారని ఆయన పేర్కొన్నారు. హాస్టల్లో ఫ్యాన్లు సక్రమంగా పనిచేయడం లేదని అదేవిధంగా విద్యార్థుల నిద్రించే చోట లెటిన్ రూమ్ శుభ్రంగా లేదని బాత్రూములు దరిద్రంగా ఉన్నాయని వీటిని శుభ్రపరచడంలో వర్కర్లు సక్రమంగా పనిచేయడం లేదని ఆయన పేర్కొన్నారు. హాస్టల్లో మెనూ బోర్డు లేదని అడిగితే మేము పెట్టిందే తినాలి అని విద్యార్థులకు ఆంక్షలు విధిస్తున్నారని ఆయన తెలిపారు. ఇంత జరుగుతున్న ఇన్చార్జిగా కొనసాగుతున్న వార్డెన్ హరికృష్ణ కేవలం ఒకటి రెండు రోజులు మాత్రమే హాస్టల్కు వస్తూ వార్డను సరిగా పట్టించుకోవడంలేదని ఆయన అన్నారు. వార్డెన్ నిర్లక్ష్యం వల్లనే వర్కర్లు విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని సక్రమంగా మెనూ ఇవ్వడం లేదని సరిగా పట్టించుకోవడంలేదని ఆయన అన్నారు. తప్పనిసరిగా మెనూ ప్రకారం విద్యార్థులకు భోజన వసతి కల్పించాలని అదేవిధంగా వారంలో మూడు రోజులు గుడ్డు రెండు రోజులు చికెను తగిన మోతాదులో విద్యార్థులకు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు విద్యార్థుల పట్ల వర్కర్ల అనుచిత ధోరణి మంచిది కాదని దీనిపై జిల్లా బీసీడబ్ల్యూ చర్యలు తీసుకోవాలని అదేవిధంగా విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తు విద్యార్థులకు పెట్టాల్సిన మెనూ మింగేసిన వార్డెన్ హరికృష్ణ ను విధుల నుంచి తొలగించి ప్రభుత్వ సొమ్మును దుర్వినియోగం చేసిన వార్డెన్ హరికృష్ణపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని, ఈయనపై గతంలో కూడా ఆరోపణలు ఉన్నాయని వీటన్నిటిని పరిశీలనలో పెట్టి వార్డెన్ హరికృష్ణ ను విధుల నుండి తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేసి విద్యార్థులకు అండగా ఉంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా సమితీ సభ్యులు సుజన్ కుమార్ పాల్గొన్నారు.




# శాశ్వత స్వభావం కల్గిన పనులు చేస్తున్న మున్సిపల్ కార్మికులను రెగ్యులర్ చేయాలి

**కూటమి ప్రభుత్వం 12వ పిఆర్సి ప్రకటించి వేతనాలు పెంచాలి.**




**బద్వేల్ అక్టోబర్ 27 (ప్రజా జ్యోతి న్యూస్)** సోమవారం నాడు స్థానిక శ్రీనివాస ఫంక్షన్ హాల్ నందు బద్వేల్ మున్సిపల్ వర్కర్స్ఏ ఎంప్లాయిస్ యూనియన్( సిఐటియు) బద్వేలు పట్టణ (సప్తమ) 7వ మహాసభలు పులి శ్యాం ప్రవీణ్,దియ్యాల హరి, దియ్యాల దేవమ్మ గార్ల అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు కామనూరు శ్రీనివాసులరెడ్డి, యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు బిగ్రు విజయ్ కుమార్ లు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ సర్కార్ కార్మిక హక్కులను కాలరాసే విధంగా 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్లుగా మార్చుతున్నదని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తున్నదని, రాష్ట్రంలో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల తో సహా ఉద్యోగులు ఉపాధ్యాయులు ఎదురుచూస్తున్న 12వ పి.ఆర్.సిని తెలుగుదేశం కూటమి ప్రభుత్వం వెంటనే ప్రకటించి జీతాలు పెంచాలని, డిఏ, సరెండర్ లీవ్ బకాయిలు చెల్లించాలని, ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మున్సిపల్ కార్మికుల సమ్మె కాలపు ఒప్పందాలకు జీవోలు జారీ చేయాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన 13 గంటల పని దినాన్ని రద్దు చేయాలని, మహిళ కార్మికులతో రాత్రిపూట షిఫ్ట్ లలో పని చేయించే విధానాన్ని స్వస్తి పలకాలని, రిటైర్మెంట్, అనారోగ్యం, చనిపోయిన వారి స్థానాలలో వారి పిల్లలకు ఉద్యోగ అవకాశం కల్పించాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని, ఎన్.ఎం.ఆర్, బదిలీ ,కోవిడ్, డైలీవేజ్ కార్మికులకు 21వేలు వేతనం చెల్లించాలని పట్టణాల విస్తరణ మేరకు సిబ్బంది సంఖ్యను పెంచడంలో తెలుగుదేశం కూటమి ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి వెంటనే విడనాలని హితవు పలికారు. మున్సిపల్ కార్మికుల మహాసభ సందర్భంగా మధ్యాహ్నం మున్సిపల్ కార్మికులందరికీ కీర్తిశేషులు ఈగ యద్దారెడ్డి గారి నరసింహారెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు ఈగ యద్దారెడ్డి వైఎస్ఆర్సిపి బూత్ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వారి సతీమణి 31 వ వార్డు కౌన్సిలర్ ఈగ యద్ధారెడ్డి గారి పద్మావతి, వారి కుమారుడు ఈగ నిరంజన్ రెడ్డి వారి కుటుంబ సభ్యులు ఈగ రవీంద్రనాథ్ రెడ్డి రుచికరమైన భోజనాన్ని ఏర్పాటు చేసి వారే స్వయంగా పాల్గొని కార్మికులకు వడ్డించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ గౌరవాధ్యక్షులు కె. శ్రీనివాసులు, సిఐటియు పట్టణ కో -కన్వీనర్ పి.సి. కొండయ్య, ఆవాజ్ జిల్లా అధ్యక్షులు పఠాన్ చాంద్ బాషా, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని, యూనియన్ పట్టణ కార్యదర్శి డి.నాగేంద్రబాబు, ఉపాధ్యక్షులు జి. శ్రీనివాసులు, కార్యదర్శులు సత్యరాజు, ప్రవీణ్ కుమార్, పాలయ్య కమిటీ సభ్యులు టి.కిరణ్, పి. రామయ్య, ఐ.చంద్రశేఖర్, పి. పెంచల వరప్రసాద్ పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొన్నారు.

## ఏఐఎస్ఎ కడప జిల్లా కన్వీనర్ గా బండి అనిల్ కుమార్

**బద్వేల్ అక్టోబర్ 27 (ప్రజా జ్యోతి న్యూస్)** ఏఐఎస్ఎ కడప జిల్లా కన్వీనర్ గా బండి అనిల్ కుమార్ ఎన్నికయ్యారు. సిపిఐ ఎంఎల్ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ బంగారు రావు, ఏఐఎస్ఎ రాష్ట్ర కార్యదర్శి నాగార్జున సిపిఐ ఎంఎల్ కడప జిల్లా కార్యదర్శి ఓబయ్య ఏఐఎస్ఎ ఇన్చార్జ్ ఎస్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జరిగిన నూతన కమిటీ సమావేశంలో జిల్లా కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు కడప జిల్లా కన్వీనర్ గా బండి అనిల్ కుమార్ కో కన్వీనర్లుగా దినేష్,విక్రమ్, నరేష్ లతోపాటు మరో 15 మంది కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఏ కడప జిల్లా కన్వీనర్ బండి అనిల్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు నారా లోకేష్ పాదయాత్రలో విద్యార్థుల కష్టాలు తీరుస్తాం రేయంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేస్తామని చెప్పి ఇచ్చిన హామీ నేడు తుంగలోకి తొక్కరన్నారు. కోట్ల రూపాయల రియంబర్స్మెంట్ బకాయిలు ఉన్నప్పటికీ వాటిని పట్టించుకోకపోవడం దుర్మార్గమన్నారు కళాశాలలో విద్యార్థులు ఫీజులు కట్టలేక బందులు పడుతున్నారని యాజమాన్యాలు విద్యార్థులపై ఒత్తిడి తెస్తున్నారని ఫీజు రియంబర్స్మెంట్ 6400 కోట్ల రూపాయలు విడుదలకై పోరాటాల కొనసాగిస్తామని అదేవిధంగా పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్షిప్ పిపిపి ఆధ్వర్యంలో ప్రైవేట్ రంగానికి ప్రభుత్వం మెడికల్ కళాశాలలో అప్పగించడం అనేది పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేయడమే నని కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే మెడికల్ కళాశాలలో ప్రవేట్ పురాణం ఆపి పేద విద్యార్థులకు వైద్య విద్యను అందించాలని అదేవిధంగా లేనిపక్షంలో విద్యార్థుల పక్షాన ఆల్ ఇండియా స్టూడెంట్ అసోసియేషన్ కడప జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఉద్యమాలు ఉధృతం చేసి పోరాటాలు కొనసాగిస్తామన్నారు.




## ఉదయగిరిలో పడకేసిన పారిశుధ్యం....

**రోడ్ల పక్కనే పేరుకుపోయిన చెత్తకుప్పలు..**
**ఉదయగిరి మండలంలో పత్తాలని ఫాగింగ్...**
**దోమల వలన విష జ్వరాల బారిన పడుతున్న వైనం..**
**చర్యలు తీసుకోవాలంటూ ప్రజలు వేడుకలు...**



**ఉదయగిరి అక్టోబర్ 27(ప్రజా జ్యోతి న్యూస్)**ఉదయగిరి మండల కేంద్రంలోని స్థానిక ఇందిరానగర్ కాలనీలో గత కొంతకాలం నుండి రోడ్డు పక్కనే చెత్తా చెదారం పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతోందని దారిన వెళ్లే ప్రజలు అధికారుల పనితీరుపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. దీంతో రాత్రి వేళల్లో ప్రజానీకంపై దోమలు దండయాత్ర చేస్తున్నాయి. దీంతో ప్రజలు దోమ కాటుకు గురై విష జ్వరాల వారిన పడుతున్నారు. సాయంత్రం 6 గంటల్లో అయిందంటే చాలు బయటకు రావాలంటేనే భయపడిపోతున్నారు. దోమలు ముక్కుమ్మడిగా దాడి చేస్తున్నాయి. ఖాళీ స్థలాలు.. పేరుకుపోయిన చెత్త చెదారం... డ్రైనేజీ కాలువలు వాటి పునరుత్పత్తికి కేంద్రాలుగా తయారయ్యాయి. దీంతో డ్రైనేజీ కాలువలో దోమలకు ఆవాసాలుగా తయారయ్యాయి. వాటి ద్వారా ప్రజలు విశ జ్వరాల బారిన పడుతున్నారు. పట్టణంలో దోమల నివారణలో , పారిశుద్ధ్యం లో నివారణలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారు. ఎన్నోసార్లు అధికారులకు తెలియజేసినప్పటికీ తమకు ఏమి పట్టనట్టు వ్యవహరిస్తున్న పంచాయతీ అధికారులు. ఇప్పటికైనా మా కాలనీలో పేరుకొని పోయి ఉన్న చెత్తను, అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ కాలువలను, శుభ్రం చేసి దోమల నుండి, విష జ్వరాల బారి నుండి మమ్మలను మా పిల్లలను కాపాడాలని వేడుకుంటున్న కాలనీవాసులు.

## గుండెపోటుతో మృతి చెందిన టిడిపి కార్యకర్తకు పూలమాల వేసి నివాళులర్పిస్తున్న భూమా జగత్



**దొర్నిపాడు అక్టోబర్ 27 ప్రజా జ్యోతి న్యూస్** దొర్నిపాడు మండలం భాగ్యనగరం గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త కొప్పరపు శ్రీరాములు గత రాత్రి గుండెపోటుతో మృతి చెందిన విషయం తెలుసుకున్న ఆళ్లగడ్డ టిడిపి యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి అక్కడికి వెళ్లి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ భూమా కుటుంబం టిడిపి ప్రభుత్వం ఎల్లవేళలా మీకు అండగా ఉంటుందని టీడీపీ యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి భరోసా ఇవ్వడం జరిగింది.

## విద్యార్థులు క్రీడలపై ఆసక్తిని పెంచుకోవాలి

**మండల క్రీడా పోటీలను ప్రారంభించిన గుమ్మనూరు నారాయణ స్వామి**



**గుంతకల్లు అక్టోబర్ 27 (ప్రజా జ్యోతి):** విద్యార్థులు ప్రాథమిక దశమించే క్రీడలపై ఆసక్తిని పెంచుకొని ఇష్టమైన ఆటలో రాణించాలని టిడిపి గుంతకల్లు మండలం ఇన్చార్జి గుమ్మనూరు నారాయణ స్వామి అన్నారు. సోమవారం పట్టణంలోని బాయ్స్ హై స్కూల్ నందు విద్యార్థులకు మండల స్థాయి క్రీడా పోటీలను గుమ్మనూరు నారాయణ స్వామి టాస్ ఎగరవేసి మండల స్థాయి క్రీడా పోటీలను ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా గుమ్మనూరు నారాయణస్వామి మాట్లాడుతూ విద్యార్థి దశలో పిల్లలకు క్రీడలు ఎంతో మానసి క ఉల్లాసాన్ని అందిస్తాయి కాబట్టి మండల స్థాయిలో భాగా రాణించి మన గుంతకల్లు నియోజకవర్గం నుంచి జిల్లా స్థాయికు ఎంపిక కావాలని ఈ సందర్భంగా గుమ్మనూరు నారాయణ స్వామి విద్యార్థులకు సూచించడం జరిగింది.ఈ కార్యక్రమంలో టిడిపి గుంతకల్లు పట్టణ మరియు మండల కూటమి నాయకులు పాల్గొన్నారు.

# శివాలయం పాలకమండలి ప్రమాణ స్వీకారం

**అక్టోబర్ 27 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్, కడప జిల్లా ప్రతినిధి** ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి సోమవారం పట్టణ నడిబొడ్డున వున్న అగస్త్యేశ్వరాలయం నూతన పాలకమండలి ఛైర్మన్ గా వంగల నారాయణ రెడ్డి, పాలకమండలి సభ్యులుగా అవ్వారు చిన్న వెంకటరమణ, లక్ష్మీదేవి, వి. సుభాషిణి, బి మాధవి, కట్టమీది జయవర్ధన్ రెడ్డి, పాలకట్ శంకర్ కుమార్, సోమా తిరుమల నాథ్, ఉట్టి వెంకటలక్ష్మి, దేవరశెట్టి శివ నాగేళ్ల నాగ విక్రాంత్, కేశేపల్లి కాంతమ్మ, ఎక్స్ ఆఫీషియో మెంబర్ గా తరిమెల మహేశ్వర శర్మ లతో ఆలయ అసిస్టెంట్ కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి జె. వెంకటసుబ్బయ్య ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి మాట్లాడుతూ ప్రొద్దుటూరు పట్టణ నడిబొడ్డున వున్న అగస్త్యేశ్వరాలయం ఎంతో పురాతనమైనది, మహిమాన్వితమైనదని, సాక్షాత్తు అగస్త్య మహాముని ఇక్కడి మూలవిరాట్టును ప్రతిష్టించారని వివరించారు. ఇటువంటి ఆలయం ఛైర్మన్, ధర్మకర్త లుగా ప్రమాణ స్వీకారం చేసిన వీరంతా గత పాలకమండలి సభ్యులులానే అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వంగల నారాయణ రెడ్డి నే ఎన్నుకోవడానికి గల కారణం అడిగినప్పుడు తాను ఆయన గత కొన్ని సంవత్సరాలుగా చేయించిన తిరుమల పాదయాత్ర ను తెలిపితే ఆయన కూడా సంతోషించారని తెలిపారు. ఆలయ ఛైర్మన్, ఈఓ, ధర్మకర్తల మండలి కలిసి ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. అనంతరం నూతన



ఛైర్మన్ వంగల నారాయణ రెడ్డి, సభ్యులు మాట్లాడుతూ శివాలయం అభివృద్ధికి తమ శాయశక్తులా కృషి చేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో బీజేపీ కడప జిల్లా అధ్యక్షుడు వెంకట సుబ్బారెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు సీఎం సురేష్ నాయుడు, ముక్తియార్, మాజీ ఎంపిపి నంద్యాల రాఘవ రెడ్డి, మాజీ మున్సిపల్ ఛైర్మన్ అసం రఘురామిరెడ్డి, పట్టణ టిడిపి అధ్యక్షుడు చల్లా రాజగోపాల్ యాదవ్, ఆర్యవైశ్య భూశెట్టి రామ్మోహన్, టిడిపి సీనియర్ నాయకులు సుధాకర్ రెడ్డి, టౌన్ బ్యాంక్ ప్రెసిడెంట్ బొగ్గుల సుబ్బారెడ్డి, టిడిపి నాయకులు బేపారి జాకీర్ అహ్మద్, మాజీ జడ్పీటీసీ తోట మహేశ్వర రెడ్డి, ఆర్యవైశ్య సభ ఉపాధ్యక్షులు జొన్నలగడ్డ రవీంద్ర బాబు, టిడిపి నాయకులు ఘంటసాల వెంకటేశ్వర్లు, రసూల్ గౌస్, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఐలమ్మ కాలనీకి మంచినీరు అందించాలని మున్సిపల్ కార్యాలయం వద్ద సిపిఎం ధర్నా

**బద్వేల్ అక్టోబర్ 27 (ప్రజా జ్యోతి న్యూస్)** సోమవారం నాడు భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) బద్వేలు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పేద ప్రజలు నివసిస్తున్న ఐలమ్మ కాలనీ వాసులకు మంచినీరు అందించకుండా ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న మున్సిపల్ ఏఈ మహేష్ పై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి అనంతరం మున్సిపల్ మేనేజర్ గారికి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి కె. శ్రీను మాట్లాడుతూ పట్టణ శివారు ప్రాంతమైన ఐలమ్మ కాలనీ నిర్మితమై దాదాపు 20 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ అక్కడ నివసిస్తున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన పేద ప్రజలకు బ్రహ్మ సాగర్ మంచినీటి సౌకర్యం లేనప్పటికీ పూర్వపు బోరు మోటర్ ద్వారా వచ్చే మంచినీటిని సైతం కాలనీవాసులే చందాలు పోగేసుకుని కొండ ప్రాంతానికి పైపులైన్ ఏర్పాటు చేసుకొని వీధి కుళాయిల ద్వారా నీరు పట్టుకుంటే అది ఓర్వలేని స్థానిక వైసీపీ ప్రముఖ నాయకుని డ్రైవర్ మాటలకు తలొగ్గి, వైసీపీ నాయకులకు ఏజెంట్ లాగా వ్యవహరిస్తూ పేద ప్రజలు చందాలు పోగేసుకుని ఏర్పాటు చేసుకున్న పైపులైను ధ్వంసం చేసి ప్రజలకి నీటి సౌకర్యం లేకుండా చేసి ఇది ఏమిటని ప్రశ్నించిన పేద ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి దౌర్జన్యం చేస్తున్న బద్వేల్ మున్సిపల్ ఏఈ మహేష్ పైన



కట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ప్రజల పన్నులతో జీతం తీసుకుంటున్న ఏ ఈ ప్రజల సౌకర్యాలను మరచి నాయకుల మాటలకు వత్తాసు పలకడం సరైంది కాదని హితవు పలికారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు పేద ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్న మున్సిపల్ ఏ ఈ పై చర్యలు తీసుకొని పేద ప్రజలు నివాసం ఉన్న ఐలమ్మ కాలనీకి మంచినీటి సౌకర్యం కల్పించాలని, నివాసమున్న ప్రతి కుటుంబానికి డోర్ నెంబరు వేసి ఇంటి పన్ను విధించాలని, కాలనీలో మౌలిక సౌకర్యాలైన సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ కాలువలు, వీధిలైట్లు ఏర్పాటు చేయాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు ముడియం చిన్ని, చెప్పలి సుబ్బరాయుడు, పసువుల మోక్షమ్మ,సగిలి రాయప్ప, శాఖ కార్యదర్శులు షేక్ మస్తాన్ బీ, మూర ప్రసాద్, నాయకులు రాజగోపాల్, ఫాతిమా, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుపై ధర్నా చేస్తున్న హిజ్రాలు






పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నం ప్రయత్నించిన హిజ్రాలు
హిజ్రాల ముసుగులో దందా నడిపిస్తున్న అసిఫ్....
గంజాయి ముటాతో గుంటకల్ హిజ్రాల పై అర్ధరాత్రి దాడి, బెదిరింపులు.......
హిజ్రాల ఇంటికి చొరబడి ఆస్తులు ధ్వంసం చేస్తున్న అసిఫ్ బ్యాచ్
ఆసిఫాను వెంటనే అరెస్టు చేసి న్యాయం చేయాలి....... గుంతకల్ హిజ్రాలు
ఇళ్లలోకి దూరి చంపుతామంటూ బెదిరిస్తున్న పట్టించుకోరా........
మాకు న్యాయం కావాలంటు రోడ్డుపై ధర్నా ......
పోలీసుల కాళ్లు పట్టుకొని వేడుకున్న హిజ్రాలు......

**గుంతకల్లు అక్టోబర్ 27 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని డిఎస్పి కార్యాలయం మందు మాకు న్యాయం చేయాలంటూ హిజ్రాలు నిరసన చేపట్టారు. వారు మాట్లాడుతూ అనంతపురం కు చెందిన ఆసిఫా అనే వ్యక్తి హిజ్రాలకు అండగా ఉంటాంతో గత ఎనిమిది నెలలకు టార్చర్ పెడుతున్నారని లక్షలకు లక్షలకు కావాలంటు బెదిరిస్తున్నాడని డబ్బులు ఇస్తున్న కూడా ఇంకా కావాలి అంటూ బెదిరింపులకు గురి చేస్తున్నాడని ఇవ్వని పక్షంలో ఇళ్లల్లోకి దూరి సామగ్రిని పగల కొట్టి చంపుతానంటూ బెదిరిస్తున్నట్లు తెలిపారు. మీరు ఏ స్టేషన్ కి వెళ్లిన న్యాయం జరగదు ఆ స్టేషన్లకు నేను కొనేశాను ని వారిని చంపేసి రైలు బట్టల మీద వేస్తాదని,పై ఆఫీసర్ కి కంప్లైంట్ ఇచ్చేకి వెళితే కిడ్నాప్ చేసి వారి చేతి మీద ఈ వీపు మీద కత్తితో కోసి భయపెడు తున్నారని మేము ఆధారాల తో సహా ఇస్తున్నా ము వెంటనే ఆ వ్యక్తిని అరెస్టు చేయాలని కోరారు.ఆ వ్యక్తి నుంచి ప్రాణహాని ఉందని రక్షణ కల్పించాలని పోలీసుల కాళ్లు పట్టుకొని వేడుకున్నారు.

# ప్రధానమంత్రి మోదికి ప్రత్యేక కృతజ్ఞతలు:

దేశాయ్ గురు రాజారావు

**నందవరం అక్టోబర్ 27(ప్రజా జ్యోతి ):**అంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలమీద అబిమానం చూపిన నరేంద్ర మోదీ కి హర్షం వ్యక్తం చేసిన బిజెపి నాయకులు గురురాజ్ దేశాయ్, దయాసాగర్ ప్రదానమంత్రి నరెంద్ర మోదీకి మరియు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి కృత్షతలు తెలిపారు. ఈ సందర్బంగా గురురాజ్ దేశాయ్ మాట్లాడుచూ ప్రధానమంత్రి ఆవాజ్ యోజనా పతకం క్రింద గ్రామీణ ప్రాంతాలలో అర్హులైన వారికి ఇళ్ల నిర్మాణానికి ఆంధ్రప్రదేశ్ రాష్టానికి ప్రత్యేక అవకాశం కల్పించిన బిజెపి కేంద్ర ప్రభుత్వం. రాష్ట్ర కూటమి ప్రభుత్వ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి అభ్యర్థన వలన నరేంద్ర మోడీ ఆదేశాలమేరకు కేంద్రప్రభుత్వం వచ్చేనెల నవంబరు 05 వ తారకు వరకు గడువు పెంచింది. అర్హులైనవారు గృహనిర్వాహణ శాఖ కార్యలయంలో దరఖాస్తు చేసుకోవలసిందిగా తెలిపారు. ఈ అవకాశాన్ని ఎమ్మిగనూరు ప్రజలు సద్వినియొగం చేసుకొవలసిందిగా కోరారు. ఈ పథకం వలన రాష్ట్రంలో దాదాపుగా 05 లక్షల కుటుంబాలకు లబ్ది చేకూరుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచు మరియు కాలవ చైర్మన్ రామన్న గౌడు, కాలని బిజెపి నాయకులు కె



శివ, డానియల్ మరియు సోషల్ మీడియ కన్వినర్ దండు వీరేష్ పాల్గోన్నారు.

# అదానీ కంపెనీల్లో బలవంతంగా ఎస్ఐసితో పెట్టుబడులకు ఒత్తిడి చేయడాన్ని ఏఐటీయూసీ జిల్లా సమితి తీవ్రంగా ఖండిస్తున్నాం

**అదానీ గ్రూప్ ప్రయోజనాల కోసం ఎన్ఐసి పాలసీదారుల పొదుపును వాడుకోవడం దుర్మార్గం**

**ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ**



**అన్నమయ్య జిల్లా అక్టోబర్ 27 (ప్రజా జ్యోతి)** దేశ ప్రజల కష్టార్జితంతో ఎదిగిన ప్రతిష్టాత్మక ప్రభుత్వరంగ సంస్థ ఎస్ఐసిని అదానీ ప్రయోజనాల కోసం నరేంద్రమోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం బలిపెట్టడం దుర్మార్గమైన చర్య అని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ సోమవారం ఒక ప్రకటనలో ఆరోపించారు.దేశ వ్యాప్తంగా ఉన్న కోట్లాదిమంది పాలసీదారులను అదానీ వ్యాపారకాంక్షకు సమిధలుగా మార్చడం, సామాన్యుల చెమట చుక్కలే పెట్టుబడిగా ఎదిగిన ఎస్ఐసికి చెందిన వేల కోట్ల రూపాయల మొత్తాన్ని అదాని గ్రూపునకు గుట్టుచప్పుడు కాకుండా మళ్ళించేందుకు అత్యున్నత స్థాయిలో కుట్ర జరిగుతోందని ఆరోపించారు. అంతర్జాతీయంగా విత్తసంస్థలు అదానికి అప్పులు ఇవ్వడానికి నిరాకరిస్తున్న సమయంలో కేంద్ర ప్రభుత్వం 3.9 మిలియన్ డాలర్లు (33 వేల కోట్ల రూపాయలను) అదాని గ్రూపునకు మళ్లించడానికి సిద్ధమైందని ఆరోపించారు.కోట్లాది ప్రజలు తమ భవిష్యత్తు భద్రత కోసం ఎన్ఐసి లో పెట్టుబడులు పెట్టగా, ఆ నిధులను కొద్దిమంది కార్పొరేట్ మిత్రుల లాభాల కోసం ఉపయోగించడం అనేది ప్రజా నమ్మకాన్ని ద్రోహం చేయడమే అన్నారు ఎస్ఐసి అనేది దేశ ప్రజల ఆస్తి. దాన్ని కార్పొరేట్ ప్రయోజనాల కోసం వాడే హక్కు ఎవరికీ లేదు. ప్రజల పొదుపులను సురక్షితంగా ఉంచి, సామాజిక ప్రయోజనాల కోసం వినియోగించాలన్నది ప్రభుత్వ బాధ్యత. కానీ ప్రస్తుత ప్రభుత్వం "కార్పొరేట్ ఫ్రెండ్లీ పాలసీలు" పేరిట ప్రజా సంస్థలను బలహీనపరుస్తూ, దేశ ఆర్థిక వ్యవస్థను కొద్దిమందికే అంకితం చేస్తోందని ,ఈ నిర్ణయాన్ని తక్షణం వెనక్కి తీసుకోవాలని, ఎన్ఐసి పెట్టుబడులపై పారదర్శక విచారణ జరపాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## భారీ వర్షాల కారణంగాబొర్రా గుహల్ మూసివేత.




**అనంతగిరి మండలం. అక్టోబర్ 27. ప్రజా జ్యోతి న్యూస్ రిపోర్టర్.శంకర్.** అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలపరిధిలోగల ప్రముఖ పర్యాటక ప్రాంతాలు బొర్రా గుహల్.తాడిగూడ కటికి జల సందర్శ ప్రాంతాలను ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల కారణంగా 30.వ తేదీ వరకు మూసివేస్తున్నట్లు అనంతగిరి మండల శాఖ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు.పర్యాటకులు తప్పనిసరిగా ఈ విషయాన్ని గమనించాలని కోరారు.

## మొంతా తుఫాను దృష్ట్యా ప్రజలందరూ అత్యంత జాగ్రత్తగా ఉండాలి

**జి.కొండూరు విద్యుత్ శాఖ అధికారి ఎఈ!**



**జి.కొండూరు:( అక్టోబర్ 27 ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు):**మండల కేంద్రమైన జి.కొండూరు విద్యుత్ శాఖ అధికారి ఏఈ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేస్తూ... ముంచుకొస్తున్న మొంతా తుఫాను దృష్ట్యా ప్రజలందరూ అత్యంత జాగ్రత్తగా ఉండాలన్నారు. అలాగే ఎప్పటికప్పుడు విద్యుత్ సిబ్బందితో మాట్లాడుతూ,విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్ లకు దూరంగా సురక్షితంగా ఉండాలని,ఏమైనా విద్యుత్ స్తంభాలు పడిపోయిన గాని..కరెంట్ వైర్ లు తెగిపడిన గాని వాటిని తాకరాదని, కరెంటు లైన్ లపై చెట్లు కానీ,చెట్లు కొమ్మలు కానీ పడిన యెడల వెంటనే తెలియపరచలన్నారు.కరెంటు సంబంధించి ఏ సంఘటన జరిగినా....వెంటనే మీకు సంబంధించిన,సబ్ స్టేషన్ కు గాని....విద్యుత్ సిబ్బందికి గాని....లేదా కంట్రోల్ రూమ్ నెంబర్ 1912 కు సమాచారం ఇవ్వవలసిందిగా తెలియజేయడమైనది విద్యుత్ శాఖ అధికారి ఏఈ తెలిపారు.అలాగే ప్రజలందరూ కరెంటుతో అత్యంత అప్రమత్తంగా ఉండాలని,మరియు విద్యుత్ శాఖకు సహకరించండి... ఎటువంటి ప్రాణనష్టం జరగకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని విద్యుత్ శాఖ అధికారి ఏఈ తెలిపారు.


## తుపాను సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోండి-



**శిరివెళ్ల అక్టోబర్ 27 ప్రజా జ్యోతి న్యూస్** ఇఓ అశ్విన్ కుమార్ శిరివెళ్ల మేజర్ గ్రామ పంచాయతీ మరియు పరిసర ప్రాంత ఈఓ అశ్విని కుమార్ పలు సూచనలు సలహాలు అందించారు.ప్రజలకు ప్రభుత్వం నుండి వెలువడే కమ్యూనికేషన్ కొరకు మీ మొబైల్ ఫోన్‌ను ఛార్జ్ చేసి ఉంచండి, అత్యవసర హెచ్చరికల ఎస్ఎంఎస్ సేవల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. భద్రత కోసం అధికారుల సూచనలను "అత్యవసర సేవలు" సూచనలను పాటించాలి ప్రభుత్వ అధికారులు సూచించిన సురక్షిత ప్రాంతాలకు వెళ్లండి ప్రభుత్వ సహాయక కార్యక్రమాల కోసం అప్రమత్తంగా ఉంటూ పుకార్లు నమ్మకుండా ప్రశాంతంగా ఉండండి, భయపడకండి మీ కుటుంబ సభ్యులు, స్నేహితులతో సంప్రదించి పరిస్థితిని తెలియజేయండి గాలివాన ఈదురు గాలులు సంభవిస్తున్న సమయంలో వాగులు వంకలు, బావులు ప్రధాన కాలువల వద్దకు వెళ్లకుండా వీలైనంతవరకు సురక్షితంగా ఇంట్లో ఉండాలని ఈఓ అశ్విని కుమార్ తెలియజేశారు. ఎలక్ట్రిక్ మెయిన్ స్విచ్ ఆఫ్ చేయండి, అన్ని ఎలక్ట్రిక్ ఉపకరణాలను ప్లగ్ నుంచి తీసేయ్యాలని ప్రమాదకర ప్రాంతాల్లోకి వెళ్లకుండా జాగ్రత్త వహించాలని సిరివెళ్ల మేజర్ గ్రామపంచాయతీ తరుపున సూచించడం అయినది. పాత భవనాలు, చెట్లు, విద్యుత్ వైర్లు వంటి ప్రమాదకర ప్రాంతాలకు దూరంగా ఉండాలని శుభ్రమైన ఆహారం తాగునీరు తీసుకొంటూ ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని సూచించారు తమ తమ పరిసరాలను తమ సమీపంలోని వీధులను పరిశుభ్రంగా ఉంచుకుంటూ గ్రామపంచాయతీకి సహకరించాలని ఈవో అశ్విని కుమార్ పేర్కొన్నారు. అత్యవసర సహాయ నంబర్లు 112 ఎ 1070 ఎ 1800 425 0101 24ఐ7 కు ఫోన్ చేయాలని తెలియజేయడం జరిగింది.

# మెంథా తుఫాను ప్రభావం వలన పంటలలో జాగ్రత్తలు వివరించిన మండల వ్యవసాయ అధికారి

**చాగలమర్రి అక్టోబర్ 27 ప్రజా జ్యోతి న్యూస్** మొక్కజొన్న పంటలో రెండు రోజులకు మించి నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి.మురుగు కాల్వల ద్వారా నీటిని తీసివేసిన తరువాత పంటపై 2 శాతం యూరియా లేదా 1 శాతం పొటాషియం నైట్రేట్ పిచికారి చేసుకోవలెను.అధిక తేమ వలన కాండం కుళ్ళులేదా వేరు కుళ్ళు లేదా గింజ బూజు తెగులు రాకుండా కార్బెండజిం 2-3 గ్రా/లీ లేదా మెటలాక్సిల్ 2గ్రా/లీ నీటికి చొప్పున పిచికారి చేసుకోవాలి.ప్రస్తుతం ప్రత్తి పంట వేర్వేరు ప్రాంతాలలో మొదటి తీతదశ నుండి రెండవ తీత దశల్లో ఉంది.సూచనలు : పైరులో నిలిచిన నీటిని తొలగించి, ఎకరానికి 25-30 కిలోల యూరియా మరియు 10-15 కిలోల మ్యూరేట్ ఆఫ్ పోటాష్ అదనంగా వేయాలి.. వాతావరణం అనుకులించిన వెంటనే పలుమార్లు అంతరక్రుషి చేయాలి.పూత, పిందె, కాయరాలుట నివారణకు నాప్తలిన్ అసిటిక్ యాసిడ్1 మి.లీ./ 4.5 లీటర్ల నీటికీ చొప్పున కలుపుకొని ఒకటి లేదా రెండు సార్లు 10-15 రోజుల వ్యవధిలో పిచికారీ చేసుకోవాలి. అధిక వర్షాల వలన పైరులో మెగ్నీషియం లోపం వలన ఆకులు ఎర్రబారి ఎండిపోయి రాలిపోతాయి. నివారణకు మెగ్నీషియం సల్ఫేట్ లీటరు నీటికి 10.గ్రా. చొప్పున కలిపి 7 నుంచి 10 రోజుల వ్యవధిలో పైరుపై పిచికారీ చేయాలి. ప్రత్తిలో కాయకుళ్ళు తెగులు మరియు అకుమచ్చ తెగుళ్ళను నివారించడానికి 3 గ్రా. కాపర్ ఆక్సీ క్లోరైడ్ ను లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారీ చేయాలి.రైతులు సామూహికంగా ఎకరానికి 10 నుంచి 15 లింగాకర్షణ బుట్టలను పెట్టి, గులాబీ రంగు తల్లి రెక్కల పురుగులను మాస్ ట్రాపింగ్ చేసి పురుగు నివారణ చర్యలు చేపట్టాలి. గులాబీ రంగు ఉధృతి ని బట్టి క్లోరి ఫైరి ఫాస్ 2.5 మి.లీ. లేదా క్వినాల్ ఫాస్ 2.0 మై.లీ. లేదా ప్రొఫినోఫాస్ 2.0 మి.లీ./ లీటరు నీటికికలిపి పిచికారీ చేయాలి. పంట విత్తి 100 రోజులు దాటినట్టైతే ల్యాండా సైహలో త్రిన్ 1 మి.లీ. /లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. మినుము పంట శాఖీయ దశ నుండి కాయ పరిపక్వ దశలలో ఉంది. సూచనలు: ప్రభావిత పొలాల్లో అధికంగా నిలిచిపోయిన నీటిని బయటకు తీయాలి. అధిక వర్షాల వలన ఇనుము ధాతు లోపాన్ని సరిచేయడానికి అన్నభేది 5.0 గ్రా.ం నిమ్మ ఉప్పు 0.5 గ్రా./లీటరు నీటికి చొప్పున కలుపుకొని పిచికారీ చేయాలి. ఒక వారం తర్వాత 1 శాతం 19:19:19: లేదా 1-2 శాతం పొటాషియం నైట్రేట్ ను చేయాలి. వేరుకుళ్ళు తెగులు మరియు ఆకుమచ్చ తెగుళ్లను నివారించడానికి హెక్సా కోనా జో 2 మి. లీ లేదా ప్రొపి కోన జోల్ 1 మీ. లీ. / లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారీ రైతులు అధిక వర్షాల నేపథ్యంలో పంట కోత వాయిదా వేసుకోవాలని కోసి ఆరబెట్టిన గింజలను టార్పాలిన్ పట్టలతో కప్పి ఉంచాలని కోరడమైనది. అదే విధంగా చాగలమర్రి మండలంలో 4800 హెక్టార్లలో మొక్కజొన్న సాగు చేయబడింది .మొక్కజొన్న అంతా కోతకు సిద్ధంగా ఉన్నది కనుక రైతులందరూ గమనించవలసిన విషయం ఏమిటంటే మోతా తుఫాన్ కారణంగా మొక్కజొన్న పంటను కోయకుండా కోతను వాయిదా వేసుకోవాల్సిందిగా కోరడమైనది. అలాగే అందరు రైతులకు తెలియజేయడమేమనగా మొక్కజొన్న కోసినటువంటి రైతులు ప్రభుత్వానికి నివేదిక పంపడమైనది ఆ మొక్కజొన్నను ప్రభుత్వం కొనుగోలు కేంద్రం పెట్టిన వెంటనే రైతులందరికీ



తెలియజేయడం జరుగుతుంది. రైతులు ఎవరు కూడా ఆందోళన చెందవలసిన అవసరం లేదు అని మండలం వ్యవసాయ అధికారి తెలియజేయడమైనది.

# కడప జిల్లాలో గుర్రంగుంపు వాగు పరిశీలన....





**వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తం...!**


**"కడప ఆర్డీవో ఇర్విన్, చింతకొమ్మదిన్నె తహసీల్దార్ నాగేశ్వరరావు, సీఐ బాల మద్దిలేటి తదితరులు పరిశీలించారు..!**

**చింతకొమ్మదిన్నె అక్టోబర్ 27(ప్రజాజ్యోతి న్యూస్)** భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో కడప జిల్లా చింతకొమ్మదిన్నె మండలంలోని గుర్రంగుంపు రిజర్వాయర్ సమీప వాగును అధికారులు సోమవారం పరిశీలించారు నీటి మట్టం, వాగు ప్రవాహం మరియు పరిసర భద్రతా పరిస్థితులను సమీక్షించారు. ఇటీవలి రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు, అలాగే ముందు మరిన్ని వర్షాల అవకాశాలను దృష్టిలో ఉంచుకుని అధికారులు జలప్రవాహ స్థాయిలను పర్యవేక్షిస్తూ ఎలాంటి ప్రమాద పరిస్థితులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వాగులు మరియు చెరువుల పరిసర ప్రాంతాలకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని వారు విజ్ఞప్తి చేశారు. అవసరమైతే తక్షణ సమాచారం అందించేందుకు స్థానిక సిబ్బందికి సూచనలు ఇచ్చినట్లు కూడా అధికారులు పేర్కొన్నారు.

# మొంథా తుఫాను తీవ్రత నేపథ్యంలో అధికారులు అందుబాటులో వుండాలి..

- ముంపుకు గురయ్యే లోతట్టు ప్రాంతాలను గుర్తించి సహాయ శిబిరాలు ఏర్పాటు చేయండి....!
- సహాయ శిబిరాల్లో ఆహారం, నీరు సిద్ధంగా ఉంచండి....!
- ఆకస్మిక వరదలు వస్తే పెన్నానది పొర్లుకట్టలు, చెరువు గట్లు తెగే ప్రమాదం ఉన్నందున ఇసుక బస్తాలు సిద్ధం చేసుకోవాలి....!

**బుచ్చిరెడ్డిపాలెం అక్టోబర్ 27(ప్రజా జ్యోతి ప్రతినిధి) -** అత్యవసర పరిస్థితులలో కూటమి పార్టీల నాయకులు మరియు కార్యకర్తలు సహాయ చర్యలకు సన్నద్ధం కావాలి.... ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిస్థితులు తెలుసుకుంటూ ముందస్తు చర్యలపై అధికారులు మరియు నాయకులకు సూచనలు అందిస్తున్న ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి. మొంథా తుపాను తీరం దాటే వరకు తీర ప్రాంత మత్స్యకారులు మరియు పెన్నా నది పరివాహక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు. తుఫాను తీవ్రత నేపథ్యంలో ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిస్థితులు తెలుసుకుంటూ చేపట్టాల్సిన ముందస్తు చర్యలపై అధికారులు మరియు నాయకులకు సూచనలు సలహాలు అందిస్తున్నారు. తుఫాను తీరం దాటే సందర్భంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో అధికార యంత్రాంగం అందుబాటులో ఉండి నష్ట నివారణ చర్యలు చేపట్టాలని కోరారు. ముంపుకు గురయ్యే లోతట్టు ప్రాంతాలను గుర్తించి అవసరమైతే ప్రజలను సహాయ శిబిరాలకు తరలించాలని సూచించారు. వివిధ శాఖల సమన్వయంతో ప్రజలకు ఇబ్బంది రాకుండా చూడాలని కోరారు. సహాయ శిబిరాల్లో ఆహారం, నీరు సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడితే ప్రత్యామ్నాయంగా జనరేటర్లు సిద్ధం చేసి ఉంచుకోవాలన్నారు. అంటువ్యాధులు ప్రబలకుండా ఆరోగ్యశాఖ సిబ్బంది చర్యలు చేపట్టాలన్నారు. భారీ వర్షాలతో ఆకస్మిక వరదలు వస్తే పెన్నా నది పొర్లు కట్టలు మరియు చెరువు గట్లకు గండ్లు పడే ప్రమాదం ఉన్నందున ఇసుక బస్తాలు సిద్ధం చేసి ఉంచుకోవాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో కూటమి పార్టీల నాయకులు మరియు కార్యకర్తలు సహాయ చర్యలకు సన్నద్ధం కావాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు సూచించారు. తుఫాను నేపథ్యంలో తీర ప్రాంత మరియు పెన్నా పరివాహక గ్రామాల ప్రజల భద్రత కోసం ప్రభుత్వం అన్ని ముందస్తు చర్యలు తీసుకుంటుందని ఎవరు ఆందోళన చెందవద్దని ఆమె ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు ఎప్పటికప్పుడు జిల్లా స్థాయి అధికారులతో సంప్రదిస్తూ పరిస్థితిని సమీక్షిస్తున్నారన్నారు. తుఫాన్ ముప్పు ఎదుర్కోవడానికి ఎన్డీఆర్ఎఫ్ బృందాలు జిల్లా కేంద్రంలో అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. అత్యవసర సహాయం కోసం జిల్లా కలెక్టరేట్ లోని కంట్రోల్ రూమ్ నంబర్లను 0861-2331261 ఎ 79955 76699 సంప్రదించాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు సూచించారు ఎటువంటి ప్రాణ, ఆస్థి నష్టాలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నామని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు వివరించారు.

# ఎ టి ఎస్ సెంటర్లు రద్దు చేయాలి..

**బుచ్చిరెడ్డిపాలెం అక్టోబర్ 27( ప్రజా జ్యోతి ప్రతినిధి)** రవాణా వాహనాల పై అధిక భారాలు మోపే ఏ టి ఎస్ సెంటర్లను రద్దు చేయాలని సిఐటియు మండల కార్యదర్శి చల్ల కొలుసు మల్లికార్జున డిమాండ్ చేశారు. సోమవారం ఆటో కార్మిక సంఘం ఆధ్వర్యంలో సిఐటియు కార్యాలయం వద్ద నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు ఆటో కార్మికులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ధర్నా నిర్వహించి తాసిల్దార్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రవాణా వాహనాలు ఫిట్ సర్టిఫికెట్లను మంజూరు ఆర్ టి ఎ అధికారులు నుండి కాకుండా ప్రైవేటు ఏజెన్సీకి అప్పగించడం రవాణా వాహనాలపై అధిక ఆర్థిక భారం అన్నారు. ఎ టి ఎస్ సెంటర్లో వాహనం స్కానింగ్ చేస్తారని ఏ చిన్న తప్పిదనం ఉన్న అదే రిజెక్ట్ చేస్తుందని మరల వాహనదారుడు స్లాట్ బుక్ చేసుకుని ఫీజు అదనంగా కట్టాల్సి వస్తుందని ఇది ఒక రకమైన భారమైతే, నెల్లూరు జిల్లా అంతటికి ముత్తుకూరు దగ్గర కప్పల దరువులో ప్రైవేటు కాంట్రాక్టర్ ఎ టి ఎస్ సెంటర్ ను ఏర్పాటు చేశారని జిల్లాలో అన్ని ప్రాంతాల నుండి ఇక్కడికి రావడం ఆర్థిక భారం అవుతుందన్నారు. కందుకూరు నుండి సీతారాంపురం నుండి రాపూర్ నుండి అనంతసాగరం నుండి వాహనదారులు సుమారు 100 నుండి 150 కిలోమీటర్ల ప్రయాణం చేయాల్సి వస్తుంది. సమయానికి రాకుంటే వారి స్లాట్ రద్దువుతుందని మరల డబ్బులు కట్టి ఫ్లాట్ బుక్ చేసుకోవడం భారం అవుతుందన్నారు. ఈ ఇబ్బందులను ఆసరా చేసుకుని బ్రోకర్లు ఏర్పడ్డారని మీరు వాహనదారుల నుండి వేలాది రూపాయలు వసూలు చేసి చేస్తున్నారన్నారు. అందువలన ఆర్థిక భారం పెరుగుతుందని ప్రభుత్వం తక్షణమే ఈ ఏ టి ఎస్ సెంటర్ ను రద్దుచేసి పాత పద్ధతిలో ఆర్టిఏ అధికారులే ఎఫ్సీలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ కార్యదర్శి దాసరి రాదయ్య నాయకులు మాల్యాద్రి, రమేష్, నాగరాజు, వెంకీ, శివ, సుబ్బారావు ఆటో కార్మికులకు పాల్గొన్నారు.



## ఎగువ శోభ గ్రామపంచాయతీ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

**తెలుగుదేశం పార్టీ పంచాయతీ కమిటీ అధ్యక్షుడు మట్టం శ్యామ్ సూచన.**



**అనంతగిరి మండలం. అక్టోబర్ 27. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్.** అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం. ఎగువ శోభ పంచాయతీ పరిధి 13. గ్రామాలగిరిజన ప్రజలు ఈనెల 30.వ తేదీ వరకు చాలా అప్రమత్తంగా ఉండాలని భారీ వర్షాలు ఉన్న నేపథ్యంలో పంచాయతీ ప్రజలుఈ విషయం గమనించాలని తెలుగుదేశం పార్టీ ఎగువశోభ గ్రామపంచాయతీ కమిటీ అధ్యక్షుడు మట్టం శ్యామ్ సోమవారం నాడు ప్రజా జ్యోతి దినపత్రికకు కలిసి సూచించారు. ప్రభుత్వం తుఫాన్ హెచ్చరికలు చేస్తున్న సూచనలు అందరూ పాటిద్దాంప్రాణాలు కాపాడుకుందాం.

## నీట మునిగిన పంట పొలాలను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే గంగుల నాని



**చాగలమర్రి అక్టోబర్ 27 ప్రజా జ్యోతి న్యూస్** చాగలమర్రి మండలం, డి. వనిపెంట గ్రామ సమీపం వద్ద తెలుగంగ ప్రధాన కాలువకు గత 2 రోజుల క్రితం గండి పడి 80 ఎకరాల పంట పొలాలు నీట మునిగాయి. విషయం తెలుసుకొన్న మాజీ శాసనసభ్యులు శ్రీ గంగుల బ్రిజేంద్ర రెడ్డి గండి పడిన ప్రాంతాన్ని పరిశీలించి మరియు నష్టపోయిన రైతులను పరామర్శించి తదనంతరం నష్టపోయిన రైతులకు సంబంధిత అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లి తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. వారి వెంట వైయస్సార్సీపి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇళ్లల్లోకి వెళ్లిన వర్షపు నీటిని మోటార్ ద్వారా కాలువలోకి మళ్లింపజేసిన మున్సిపల్ కమిషనర్



**గుంతకల్లు అక్టోబర్ 27 (ప్రజా జ్యోతి):** సోమవారం మధ్యాహ్నం కురిసిన భారీ వర్షం కారణంగా తిలక్ నగర్ ఏరియా నందు లోతట్టు ప్రాంతాలలో ఇండ్లలోకి వచ్చిన వర్షపు నీటిని ఇంజనీరింగ్ సిబ్బంది తో కలిసి మోటార్ల ద్వారా నీటిని పెద్ద కాలువల వైపు మళ్లింప జేసిన మున్సిపల్ కమిషనర్ నయీమ్ అహ్మద్.

## మద్యం తాగి వాహనం నడిపిన డ్రైవర్ కు జైలు శిక్ష



**ఆళ్లగడ్డ అక్టోబర్ 27 ప్రజా జ్యోతి న్యూస్** రోడ్డు భద్రత నిబంధనలు తప్పనిసరిగా పాటించండి... సురక్షితంగా గమ్యం చేరండి.ఆళ్లగడ్డ టౌన్ ఇన్స్పెక్టర్ యుగంధర్ రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు మరియు ప్రజల భద్రతను పెంపొందించేందుకు, నంద్యాల జిల్లా యస్పీ శ్రీ సునీల్ షెరాన్, ఐపీఎస్ గారి ఆదేశాలమేరకు, ఆళ్లగడ్డ డీఎస్పీ శ్రీ ప్రమోద్ సూచనలతో, ఆళ్లగడ్డ పట్టణ సీఐ యుగంధర్ ఆధ్వర్యంలో, ఆళ్లగడ్డ పట్టణ ఎస్సై లు మరియు సిబ్బంది గత కొద్ది రోజులుగా ఆళ్లగడ్డ పట్టణం లో డ్రంక్ అండ్ డ్రైవ్, సెల్ ఫోన్ డ్రైవింగ్, అతి వేగంగా వాహనాలు నడిపే వాహనదారులపై విస్తృతంగా తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఆళ్లగడ్డ పట్టణ పరిధిలో మద్యం సేవించి వాహనం నడిపిన ఒక ప్రైవేట్ స్కూల్ బస్సు డ్రైవర్ గుర్రం భాస్కర్ నడిపి తిరుపాలు, వయసు 50 సంవత్సరాలు, నరసాపురం గ్రామం, రుద్రవరం మండలం అనే వ్యక్తిని ఆళ్లగడ్డ, జుడిషియల్ ఫస్ట్ క్లాస్ కోర్టు నందు హాజరు పరచగా, గౌరవ మెజిస్ట్రేట్ లిస్కూల్ బస్సు డ్రైవర్ అయిన గుర్రం భాస్కర్ కు 10 రోజులు జైలు శిక్ష విధించారు. ఈ సందర్భంగా ఆళ్లగడ్డ పట్టణ సీఐ యుగంధర్ మాట్లాడుతూ మోటారు వాహన చట్ట నిభందనలు అతిక్రమించి వాహనం నడిపే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.

## జిల్లాస్థాయి కబడ్డీపోటీకి ,నోవి ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థి శివ కేశవ ఎంపిక




**ప్రజా జ్యోతి తుగ్గలి** సోమవారం పత్తికొండ మండలంలో జరిగిన డివిజన్ స్థాయి కబడ్డీ పోటీలలో అండర్ 14 లో భాగంగా బంగి అంపయ్య, గౌరమ్మ ,దంపతుల కుమారుడు శివ కేశవ,నోవీ స్కూల్ నుంచి జిల్లాస్థాయి కబడి,పోటీకి ఎంపిక అయ్యాడు, ఈ క్రీడలలో బి.శివ కేశవ 8వ తరగతి చదువుతున్న విద్యార్థి కబడ్డీ పోటీల్లో జిల్లాస్థాయి పోటీకి ఎంపికయ్యారని హెచ్ఎం తిప్పయ్య సోమవారం తెలిపారు, ఎంపికైన విద్యార్థిని హెచ్ఎం తిప్పయ్య, వ్యాయామ ఉపాధ్యాయుడు ఇమ్రాన్ భాష, స్కూలు ఉపాధ్యాయులు అభినందించారు.

# ఉచిత గ్యాస్ సిలిండర్లు డబ్బులు పడని వారికోసం లోపాలు సరి చేయడానికి ఒక సెంటర్ ఏర్పాటు చేయాలని ఆర్డీవోకు వినతి

**గుంతకల్లు అక్టోబర్ 27 (ప్రజా జ్యోతి):** కూటమి ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న ఉచిత గ్యాస్ సిలిండర్లు డబ్బులు పడని వారికోసం ఏమైనా లోపాలు ఉంటే సరి చేయడానికి ఒక సెంటర్ ఏర్పాటు చేయాలని ఆర్డీవోకు టిడిపి నాయకులు వినతి పత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడు తూ కూటమి ప్రభుత్వం రేషన్ కార్డు ఉన్నవారికి సంవత్సరా నికి మూడు ఉచిత గ్యాస్ సిలిండ ర్లు ఇవ్వడం జరుగుతున్నది లబ్ధి పొందిన వారు ప్రభుత్వం మీద మంచి అభిప్రాయాన్ని ఏర్పరచుకోవ డం జరుగుతున్నది.అలాగే కొందరికి అక్కడ క్కడ గ్యాస్ డబ్బులు పడని వారు ఉన్నారు.వారు మాకు గ్యాస్ డబ్బులు పడటం లేదు అని ప్రభుత్వం మీద నిరుత్సా హం ప్రకటించుచున్నారు. ఎందు కోసం పడడం లేదు అనే విషయాన్ని పరిశీలించుకోవ డానికి గ్యాస్ ఏజెన్సీల వాళ్ళ దగ్గర గాని,సచివాలయం దగ్గరికి వెళ్లిన,ఎమ్మార్వో ఆఫీస్ దగ్గర వెళ్ళిన,బ్యాంకు చుట్టూ తిరిగిన సరైన సమాచారం లభించడం లేదు ఇలాంటి వారు ఎవరైతే ఉన్నారో అలాంటి వారి కోసం ఎక్కడైనా ఒక చోట సెంటర్ లాంటిది ఏర్పాటు చేస్తే వాటిలో ఉన్న లోపాలు ఏమైనా ఉంటే సరి చేసుకున్న ఎడల లేకుంటే అర్హత లేకుండా ఉంటే వారు నిరుత్సాహానికి గురికాకుండా జరుగుతుందని ఆర్డీవో కు తెలియజేశారు. ఆర్డీవో వెంటనే స్పందించి పట్టణంలో ఒకచోట సెంటర్ను ఏర్పాటు చేయగల మని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు



గుణశేఖర్, టిడిపి రాష్ట్ర యాదవ సంఘం డైరెక్టర్ ఆమ్లెట్ మస్తాన్ యాదవ్,మాజీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు యన్. రామాంజనేయులు (అంజి), హనుమంతు,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మెంథా తుపాన్ పై మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం...

**సీతారామపుర అక్టోబర్ 27(ప్రజా జ్యోతి న్యూస్)** మండలం వ్యాప్తంగా రానున్న మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్థానిక తహశీల్దార్ షేక్ ఫజిహా తెలిపారు. ఈ క్రమంలో ఆమె సోమవారం మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రస్తుత మండలంలోని వాతావరణం పరిస్థితుల దృష్ట్య అధికారులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు పై రెవిన్యూ సిబ్బందికి, పోలీస్ శాఖ సిబ్బంది కి తహశీల్దార్ ఫజిహా పలు సూచనలు ,జాగ్రత్తలు పాటించాలని వారికి తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండి వర్షం ద్వారా ఎక్కడ ఎటువంటి అవాంతరాలు లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఏమైనా ప్రమాదాలు జరిగే పరిస్థితి ఉంటే మండల అధికారులకు సమాచారం అందించాలని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ షేక్. మస్తాన్ వలీ



,ఇంచార్జ్ ఎంపీడీవో చంద్రశేఖర్, ఏఎస్ఐ వెంకటసుబ్బయ్య, ఆర్ఐ సుభాని, పోలీస్ కానిస్టేబుల్ ప్రవీణ్ విజయ్ పాల్గొన్నారు.

# గోళ్ల రమేష్ కడసారి వీడ్గోలులో కన్నీరు పెట్టుకున్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్..







బస్సు ప్రమాదంలో అగ్నికి ఆహుతైన గోళ్ల రమేష్ కుటుంబానికి కడసారి వీడ్కోలు పలికిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్..!

గోళ్ల రమేష్, అనూష, శశాంత్, మన్విత్ పార్థివ దేహాలకు, పూలమాలవేసి ఘన నివాళి అర్పించిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్..!

అంతిమయాత్రలో ఎన్డీఏ కూటమి నాయకులు, గ్రామస్తులు, బంధుమిత్రులతో కాలినడకన పాల్గొన్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్..!

కుటుంబ బాధ్యత నాదే, మాల కొండయ్య కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటా, భరోసా కల్పించిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్..!

బస్సు ప్రమాద దుర్ఘటన, దురదృష్టకరం, అత్యంత బాధాకరం.. ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్..!

గోళ్ల రమేష్, అనూష, శశాంత్, మన్విత్, ఏ లోకంలో ఉన్న వాళ్ల పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని మనసారా కోరుకున్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్..!

కష్టంలో ఉన్న కుటుంబానికి, ఆపద్బాంధవుడు, ఆత్మబంధువుకు, అర్థం తెలిపిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్..!

**వింజమూరు అక్టోబర్ 27 (ప్రజా జ్యోతి న్యూస్)** కర్నూలు బస్సు ప్రమాదంలో అగ్నికి ఆహుతైన వింజమూరు మండలం గోళ్ల వారి పల్లి గ్రామానికి చెందిన,గోళ్ల రమేష్ అనూష శశాంత్ మన్విత్ అంతిమయాత్రలో ఉదయగిరి శాసనసభ్యులు శ్రీ కాకర్ల సురేష్ కాలినడకన పాల్గొని కడసారి వీడ్కోలు పలికారు. సోమవారం జరిగిన అంత్యక్రియలకు ముందు ఎమ్మెల్యే శ్రీ కాకర్ల సురేష్, గోళ్ల రమేష్, అనూష, శశాంత్, మన్విత్, పార్థువ మృతదేహాలకు పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ప్రమాదం జరిగిన రోజు గోళ్ల వారిపల్లె గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యే శ్రీ కాకర్ల సురేష్, ఆరోజు రాత్రి వరకు అక్కడే ఉన్నారు. ప్రమాద ఘటన తెలుసుకుంటూ, మృతదేహాలను తీసుకొచ్చేందుకు కృషి చేశారు. మూడు రోజులపాటు, అన్ని తానై ఎమ్మెల్యే చూసుకున్నారు. ఆదివారం రాత్రి ప్రత్యేక అంబులెన్స్ ద్వారా వచ్చిన మృతదేహాలకు, ఐస్ బాక్స్ లో ఉంచేందుకు ఏర్పాట్లు చేశారు. మొదటి రోజు నుండి చివరి వరకు అన్నీ ఖర్చులు ఎమ్మెల్యే భరించారు. శోకసముద్రంలో ఉన్న కుటుంబానికి ధైర్యాన్ని చెపుతూ, ఎన్డీఏ కూటమి నాయకులు, గ్రామస్తులు, బంధుమిత్రులను, సమాయత్తపరిచి ఘనంగా అంత్యక్రియల్లో కాకర్ల పాల్గొన్నారు. కష్టకాలంలో ఉన్న కుటుంబానికి ఆపద్బాంధవుడు, ఆత్మబంధువుగా నిలిచారు. గోళ్ల రమేష్ కుటుంబానికి కడసారి కన్నీటి వీడ్కోలు ఎమ్మెల్యే శ్రీ కాకర్ల సురేష్ పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఇలాంటి కష్టం ఎవరికి రాకూడదని, కష్టకాలంలో వారి కుటుంబానికి అండగా నిలిచిన వారందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. గోళ్ల మాలకొండయ్య, కుటుంబానికి 10 లక్షల రూపాయలు ప్రభుత్వం ద్వారా అందించడం జరిగిందన్నారు. నెల్లూరు పార్లమెంటు సభ్యులు శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, వారి నివాసానికి కుటుంబ సభ్యులను పరామర్శించి,విపిఆర్ ఫౌండేషన్ ద్వారా ఐదు లక్షలు, శ్రీ కాకర్ల చారి ట్రబుల్ ట్రస్ట్ ద్వారా నేను ఒక మూడు లక్షలు, మాజీ ఉపరాష్ట్రపతి శ్రీ ముప్పవరపు వెంకయ్య నాయుడు, వారి కుటుంబాన్ని పరామర్శించి శ్రీ స్వర్ణ భారతి ట్రస్ట్ ద్వారా లక్ష రూపాయలు అందించడం జరిగిందన్నారు. ఇవి కాకుండా బస్సు ఇన్సూరెన్స్, వచ్చే విధంగా కృషి చేస్తామన్నారు. ప్రభుత్వం ఒక్కొక్కరికి ఐదు లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా ప్రకటించిందని, అవి కూడా తొందరలోనే అందుతాయి అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఒక్కొక్కరికి రెండు లక్షల రూపాయల్లో ఎక్స్గ్రేషియా అందించడం జరుగుతుందన్నారు. ఆర్థికపరంగా, భరోసా ఉన్నప్పటికీ, వారిని అన్ని విధాల ఆదుకునే బాధ్యత ఎమ్మెల్యే శ్రీ కాకర్ల సురేష్ తీసుకుంటున్నట్లు తెలిపారు. మృతి చెందిన వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ప్రత్యేకంగా పోలీస్ వారికి మీడియా మిత్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు, అంతిమయాత్రలో మండల కన్వీనర్ గూడా నర్సారెడ్డి, ఎంపీపీ ఇనగనూరి మోహన్ రెడ్డి, సొసైటీ చైర్మన్ చల్లా వెంకటేశ్వర్ల యాదవ్, పట్టణ అధ్యక్షులు కోడూరు నాగిరెడ్డి, ప్రధాన కార్యదర్శి చల్లా శ్రీనివాస్ యాదవ్, మాజీ సొసైటీ అధ్యక్షులు జూపల్లి రాజారావు,కే శ్రీనివాసులు నాయుడు, జనసేన మండల అధ్యక్షులు బండారు సత్యనారాయణ,స్థానిక నాయకులు, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నివాళులు అర్పించిన ప్రసన్న కుమార్ రెడ్డి...



**బుచ్చిరెడ్డిపాలెం అక్టోబర్ 27( ప్రజా జ్యోతి ప్రతినిధి )** బుచ్చిరెడ్డిపాలెం మండలం కాగులపాడు గ్రామానికి చెందిన బిళ్ల రఘురామయ్య గారి శ్రీమతి బుచ్చిరెడ్డిపాలెం మండలం వైసీపీ ఉపాధ్యక్షులు బిళ్ల వినోద్ గారి మాతృమూర్తి బిళ్ల బుజ్జమ్మ మృతి చెందడంతో నేడు కాగులపాడు గ్రామంలోని వారి స్వగృహానికి వెళ్లి బుజ్జమ్మ గారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేసి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పిన..మాజీ మంత్రివర్యులు వైసీపీ రాష్ట్ర సభ్యులునల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి మాజీ ఛైర్మన్ జిల్లా పార్టీ అధికార ప్రతినిధి వీరి చలపతిరావు మరియు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## మునిసిపల్ డెస్క్ ఏర్పాటు......

కమిషనర్ డి. బాలకృష్ణ..



**బుచ్చిరెడ్డిపాలెం అక్టోబర్ 27( ప్రజా జ్యోతి ప్రతినిధి)** బుచ్చిరెడ్డిపాలెం పురపాలక సంఘం పరిధిలోగల ప్రజలకు మంథా తుఫాన్ ప్రభావం దృష్ట్యా ప్రజలకు సహాయం అందించుటకు హెల్ప్ లైన్ డస్క్ ఏర్పాటు చేయడం జరిగింది. సోమవారం మీడియా సమావేశంలో కమిషనర్ డి బాలకృష్ణ మాట్లాడుతూ తుఫాన్ ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని ఏర్పాటు చేశామని ఎవరైనా తుఫాన్ కారణంగా పారిశుధ్య, నీరు, విద్యుత్, అంతరాయము కలిగినచో ఈ హెల్ప్ లైన్ డెస్క్ కు ఫోన్ చేసి తక్షణ సహాయ సహకారాలు పొందగలరని కోరుచున్నాను. 9493379985, 9502170961, 8500133249 మరియు 9573042185 పై నెంబర్లను సంప్రదించవలసిందిగా కోరారు.

## మొంథా" తుఫాను హెచ్చరికల నేపథ్యంలో...

**కావలి నియోజకవర్గం ప్రజలు అప్రమత్తంగా ఉండండి...!**

**శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి**



**కావలి అక్టోబర్ 27(ప్రజా జ్యోతి ప్రతినిధి)** "మొంథా"తుఫాను హెచ్చరికలు నేపథ్యంలో 27,28,29 తేదీలలో కావలి నియోజకవర్గంలో విస్తారం గా కురుస్తున్న వర్షాల పట్ల నియోజకవర్గం ప్రజలు అందరు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి విజ్ఞప్తి చేశారు.విస్తారంగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో మత్స్యకారులు,రైతులు,అన్నదాతలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.లోతట్టు ప్రాంతాల్లో ఉండే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో అధికారులకు, నాయకులకు సమాచారం అందించాలన్నారు. ఇబ్బందికర పరిస్థితుల్లో నాయకులు, కార్యకర్తలు ప్రజలకి అందుబాటులో ఉండాలని ఆయన, పిలుపునిచ్చారు .రెవిన్యూ, మున్సిపల్, విద్యుత్, పోలీస్,అగ్నిమాపక సిబ్బంది, అప్రమత్తంగా ఉండాలని, ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని తెలిపారు.

## లోతట్టు ప్రాంతాలను , చెరువులను పరిశీలించిన అధికారులు...



**సీతారామపురం అక్టోబర్ 27(ప్రజా జ్యోతి న్యూస్)** మెంథా తుపాన్ ప్రభావంతో రానున్న మూడు రోజులు మండలంలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిచే కురిసే పరిస్థితి దృష్ట్యా సోమవారం స్థానిక తహశీల్దార్ షేక్ ఫజిహా మండలంలోని దేవమ్మచెరువు గ్రామంలోని లోతట్టు ప్రాంతాలను మరియు రంగనాయుడుపల్లి సమీపంలోని మర్రిఊట్ల చెరువును మరియు సీతారామపురం పంచాయతీ నారాయణంపేట సమీపంలోని స్వామిచెరువును మరియు పలు గ్రామాలలోని వాగులను ఆమె ఇరిగేషన్ అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... ప్రముఖ పుణ్య క్షేత్రమైన శ్రీ సిద్ధేశ్వరం దేవాలయానికి వెళ్ళే దారిలో వాగులు ఉప్పొంగే అవకాశం ఉందన్నారు.కార్తీక మాసం కనుక సుదూర ప్రాంతాల నుంచి దైవ దర్శనాన్నికి వచ్చే భక్తులు మరియు యాత్రికులు అయ్యప్ప మాల ధారణ స్వాములు వర్షపు పరిస్థితిని గమనించి రావాలని ఆమె సూచించారు. వర్షాల కారణంగా చెరువులలోకి నీరు చేరే తీరును అధికారులు పరిశీలిస్తూ, ఎప్పటికప్పటికీ గమనిస్తూ జాగ్రత్తలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు.ఎక్కడ ఎటువంటి అవాంతరాలు కలుగకుండా అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ సుభాని, విఆర్ఓలు ఖాజా మొహిద్దిన్, బాలు, ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.

# పామిడి మండల క్రీడల్లో శ్రీ చైతన్య ప్రతిభ మెరిసింది





**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో పామిడి మండల స్థాయి పాఠశాల క్రీడా పోటీలు మరియు సెలక్షన్ కార్యక్రమం సోమవారం పామిడి టి.సి. ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఉత్సాహంగా ప్రారంభమైంది. వ్యాయామ ఉపాధ్యాయులు నాగరాజు, రామకృష్ణ ఆధ్వర్యంలో ఈ క్రీడా పోటీలు సజావుగా నిర్వహించబడ్డాయి. అండర్14 మరియు అండర్17 విభాగాలలో బాల, బాలికల విభాగాల్లో పామిడి మండలంలోని ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు. క్రీడాస్ఫూర్తితో జరిగిన ఈ పోటీల్లో పామిడి శ్రీ చైతన్య విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి మెరిశారు. వారు అండర్14 బాలుర విభాగంలో మరియు అండర్17 బాలుర విభాగంలో కబడ్డీ పోటీల్లో మండల స్థాయిలో విజయం సాధించి పాఠశాల పేరు ప్రఖ్యాతులు తెచ్చిపెట్టారు. విజయం సాధించిన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు. "విద్యార్థుల క్రమశిక్షణ, శ్రమ మరియు టీమ్ స్పిరిట్ వల్లే ఈ విజయం సాధ్యమైంది" అని వ్యాయామ ఉపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయుడు కార్తీక్ తదితరులు పాల్గొన్నారు

# నిరుపయోగ బస్సు షెల్టర్ పరిశీలన.





**నెల్లూరు జిల్లా జోనల్ చైర్మన్ సున్నపురెడ్డి సురేష్ రెడ్డి...**

**సీతారామపురం అక్టోబర్ 27(ప్రజా జ్యోతి న్యూస్)** ఆర్టీసీ ప్రయాణికులకు మెరుగైన సేవలందించడానికి, మౌలిక సదుపాయాల కల్పనకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని నెల్లూరు జిల్లా జోనల్ ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి చెప్పారు. సోమవారం ఆయన సీతారామపురంలో నిపయోగంగా ఉన్న బస్ స్టేషన్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..వీలైంత త్వరలో ఈ బస్టాండును వినియోగంలోకి తీసుకువస్తామని పేర్కొన్నారు. తక్కువ చార్జీతో ప్రజలకు సురక్షిత ప్రయాణాన్ని అందించేది ఆర్టీసీ అన్నారు. స్త్రీ శక్తి పథకం మహిళలు బాగా ఉపయోగించుకుంటున్నారని ఈ పథకం విజయవంతమైనదని కావున పరిస్థితులను బట్టి ఈప్రాంతంలో బస్ సర్వీసులు కూడా పెంచడం జరుగుతుందని తెలిపారు. ఇటీవల విస్తరించిన రోడ్డు రవాణా బట్టి బద్వేల్ మరియు పరిసర ప్రాంతాలకు కూడా బస్ సర్వీసులు నడిచే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ ప్రాంతం అభివృద్ధి కొరకు మంచి ఉద్దేశంతో విలువైన స్థలాన్ని మరియు విశాలమైన స్థలాన్ని దాతలు ఆర్టీసీకి ఇచ్చారని వారి ఆశను తీర్చే విధంగా త్వరలో ఈ ప్రాంతంలోని బస్టాండ్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని ఆయన అన్నారు. దశాబ్దాల ప్రజల కలను త్వరలో నెరవేరుస్తామని ప్రజలకు మేలు కొరకు, శ్రేయస్సుకు ,సంక్షేమానికి బిజెపి ప్రభుత్వం ఎల్లవేళలా ముందుంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సీనియర్ బీజేపీ నాయకులు మేకపాటి మాల్యాద్రి మరియు మారంరెడ్డి పల్లి సొసైటీ చైర్మన్ సోమనబోయిన రాజశేఖర్ మరియు పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మిగనూరు నవోదయ కోచింగ్ సెంటర్లపై ఆగ్రహం వ్యక్తం చేసిన కలెక్టర్

**విద్యార్థి సంఘాల ఫిర్యాదు మేరకు పది రోజుల్లో కోచింగ్ సెంటర్లు ను మూసివేస్తామని హామీ ఇచ్చిన కలెక్టర్ ఏ సిరి**



**ఎమ్మిగనూరు అక్టోబర్ 27(ప్రజా జ్యోతి):**పట్టణంలో అక్రమంగా నిర్వహిస్తున్నటువంటి నవోదయ కోచింగ్ సెంటర్లపై విచారణ జరిగి నెలలు గడుస్తున్న పట్టించుకోని డి ఈ ఓ పై చర్యలు తీసుకుని నవోదయ కోచింగ్ సెంటర్లను మూసివేయాలంటూ ఈరోజు విద్యార్థి సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో కర్నూల్ కలెక్టర్ కి ఫిర్యాదు చేయడం జరిగింది. కావున కలెక్టర్ దీనికి స్పందించి డీఈఓ గారిని పిలిచి ఆయన పైన ఆగ్రహానికి గురి కావడం జరిగింది మీరు పది రోజుల్లోగా ఆ నవోదయ కోచింగ్ సెంటర్లలో ఎంతమందివిద్యార్థులు ఉన్నారో వారు ఏ ఏ పాఠశాలలో చదువుతున్నారో ఆయా పాఠశాల హెచ్ఎం లకు ఎంఈఓ ల ద్వారా నోటీసులు జారీ చేయమని అదేవిధంగా అక్రమంగా నడుపుతున్న ఆ కోచింగ్ సెంటర్ యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేయమని ఆమె ఆదేశించడం జరిగింది ఈ సందర్భంగా విద్యార్థి సంఘం నాయకులు ఆఫ్రిది ఉదయ్ శేఖర్ రఘునాథ్ మాట్లాడుతూ విద్యార్థుల ప్రాణాలతో వ్యాపారం చేస్తూ నా విక్టరీ,టాపర్, విన్నర్, గురు, సాయివిజ్ఞాన్,ఆజాద్ తదితర నవోదయ కోచింగ్ సెంటర్లు విద్యార్థుల ప్రాణాలను హరించి వేస్తున్నారు అని కాకుండా ఈ కోచింగ్ సెంటర్లలో విద్యార్థులను చాలా మానసికా ఉల్లాసాన్ని దూరం చేసి తమ స్వలాభం కోసం తమ జేబులను నింపుకోవడానికి విద్యార్థులను ఇబ్బంది పెడుతూన్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఇవే కాకుండా విద్యార్థులకు సరైన వసతి మరియు నాణ్యమైనభోజనం కల్పించకపోయిన విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర నుండి 70 వేల నుండి 80 వేల వరకు వసూలు చేస్తూ విద్యార్థులు తల్లిదండ్రులను మోసం చేయడం జరుగుతుందని మరియు పాఠశాల సమయంలో పాఠశాలల్లో ఉండాల్సిన విద్యార్థులు ఈ కోచింగ్ సెంటర్ లో ఉండడం జరుగుతుందని ఇది ప్రభుత్వా నియమ నిబంధనల ప్రకారం బడి ఈడు పిల్లలు బడిలో ఉండాలి అని ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన కార్యక్రమాలు చేస్తూ ఉంటే వారు మాత్రం విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడడం సరికాదు అని వారు హెచ్చరించారు ఇకనైనా అధికారులు స్పందించి ఈ కోచింగ్ సెంటర్ల దందాను మరియు కోచింగ్ సెంటర్లను సీజ్ చేయాలని వారు డిమాండ్ చేశారు లేనిపక్షంలో మరిన్ని ఉద్యమాలకు పూనుకుంటామని వారు హెచ్చరించారు.

# ప్రజలు ఫోన్ చేసిన వెంటనే స్పందించాలి

**నెల్లూరు కలెక్టరేట్‌లో కంట్రోల్ రూంను పరిశీలించిన జిల్లా ప్రత్యేకాధికారి యువరాజ్**

**అక్టోబర్ 27 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి)** మొంథా తుఫాను నేపథ్యంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ కు సహాయం కోసం ప్రజలు ఫోన్ చేసిన వెంటనే స్పందించాలని ..కంట్రోల్ రూమ్ లో పనిచేస్తున్న సిబ్బందిని జిల్లా ప్రత్యేకాధికారి యువరాజ్ ఆదేశించారు. సోమవారం మొంథా తుఫాన్ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నెల్లూరు జిల్లాకు నియమించిన ప్రత్యేకాధికారి యువరాజ్ అధికారులతో సమీక్షాసమావేశానికి ముందు ప్రజలకు సహాయం అందించేందుకు నెల్లూరు కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో ఏర్పాటుచేసిన కంట్రోల్ రూంను జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లతో కలిసి జిల్లా ప్రత్యేకాధికారి యువరాజ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన సహాయం కోసం ప్రజలు ఫోన్ చేసిన వెంటనే స్పందించాలని, సమస్యను పూర్తిగా తెలుసుకుని సంబంధిత అధికారులకు తక్షణమే సమాచారం అందించాలని సిబ్బందికి సూచించారు. జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా మాట్లాడుతూ..జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కంట్రోల్ రూంతో పాటు కందుకూరు సబ్ కలెక్టర్ కార్యాలయం, నెల్లూరు, కావలి, ఆత్మకూరు ఆర్డీవో కార్యాలయాల్లో 24 గంటలు పని చేసేలా కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేయడం జరిగిందని.. భారీవర్షాలకు సంబంధించి ఏద్కెనా సమాచారాన్ని ఆయా రెవెన్యూ డివిజన్ల కంట్రోల్ రూమ్ నెంబర్లకు కాల్ చేసి తెలుసుకోవచ్చని ప్రజలకు సూచించామని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల ప్రత్యేక అధికారి యువరాజ్ కు తెలిపారు. జిల్లా కలెక్టరు కార్యాలయంతో పాటు అన్ని రెవెన్యూ డివిజన్ల వారీగా ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నెంబర్లు నెల్లూరు జిల్లా కలెక్టరేట్ కంట్రోలు రూం నెంబర్లు : 0861 2331261, 7995576699 కందుకూరు సబ్ కలెక్టర్ కార్యాలయం,: 7601002776 ఆర్డీవో కార్యాలయం, నెల్లూరు : 9849904061 ఆర్డీవో కార్యాలయం, ఆత్మకూరు : 9100948215 ఆర్డీవో కార్యాలయం, కావలి : 7702267559



## ఘనంగా మాజీ ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్ జన్మదిన వేడుకలు...




**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** గుంతకల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్. జితేంద్ర గౌడ్ జన్మదిన వేడుకలు ఆదివారం గుంతకల్ పట్టణంలోని ఆయన నివాసంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. పామిడి పట్టణానికి చెందిన టిడిపి నాయకులు జితేంద్ర గౌడ్ ని శాలువా, పూలమాలతో సత్కరించి, కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు ఆయనకు ఆయురారోగ్యాలతో చిరకాలం పార్టీకి సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు జింకల రామకృష్ణ, ఉప్పర రామాంజనేయులు, తలారి మస్తాన్, గాదిలింగ, మూడవ వార్డు సూరి, దూద్ పీర, యుగంధర్, ఎన్. రవీంద్ర యువత నాయకులు, మహిళా నాయకులు మరియు అనేక మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

## చెప్పి న్యాయం చేసిన కలెక్టర్ ఆనంద్..



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** నార్పల మండలానికి చెందిన షేక్షవలి అనే నేను రెండు సంవత్సరాలుగా తిరుగుతూ న్యాయం కోసం పోరాడుతున్నాను. నా తండ్రి సిలర్ సాహెబ్ కి 2011లో 1.50 ఎకరాల భూమి రిజిస్ట్రేషన్ అయ్యింది. అయితే 2014లో అతని బాబాయిలు ు ఖాసీం వలి, దాదవలి ు కలిసి తండ్రి పేరును మినహాయించి, నకిలీ ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికేట్ సృష్టించి, ఆ భూమిని రీ-రిజిస్ట్రేషన్ ద్వారా తమ పేర్లకు మార్చుకున్నారు. ఇద్దరు కలెక్టర్లు మారినా, షేక్షవలి కి న్యాయం దొరకలేదు. కానీ ప్రస్తుతం ఉన్న కలెక్టర్ ఆనంద్ దృష్టికి విషయం తీసుకెళ్లిన తర్వాత ఆయన వెంటనే స్పందించి న్యాయం చేస్తానని మాట ఇచ్చారు ు చెప్పినట్టే చేశారు. మాకు అసలైన దీపావళి పండుగ ఇప్పుడు వచ్చింది" అని ఆనందంతో చెప్పారు షేక్షవాలి .సామాన్య ప్రజల సమస్యలను చిత్తశుద్ధితో పరిష్కరించిన కలెక్టర్ కి ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు



**ఆళ్లగడ్డ అక్టోబర్ 27 ప్రజా జ్యోతి న్యూస్** రక్తదానం చేసి పలువురికి ఆదర్శంగా నిలిచిన ఆళ్లగడ్డ డీఎస్పీ ప్రమోద్ పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు విజయవంతంగా నిర్వహించాలన్న నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షెరాన్ ఐ పి ఎస్ ఆదేశాలమేరకు ఆళ్లగడ్డ సబ్ డివిజన్ డీయస్పీ కే .ప్రమోద్ ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ పట్టణంలోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో సోమవారం నిర్వహించిన మెగా రక్షదాన శిబిరం ప్రజలందరి సహకారంతో విజయవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముందుగా ఆళ్లగడ్డ డిఎస్పి కే ప్రమోద్ రక్తదానం చేసి పలువురికి ఆదర్శంగా నిలిచారు, అనంతరం ఆళ్లగడ్డ పట్టణ సీఐ యుగంధర్ సబ్ డివిజన్ పరిధిలోని ఎస్సైలు, ఇతర పోలీసు సిబ్బంది మొత్తం -27 మంది, యువత, ఇతర ప్రజలు -79 మంది మొత్తంగా 106 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన స్టేట్ రెడ్ క్రాస్ సొసైటీ సిబ్బందికి, ప్రజలకు, ఆళ్లగడ్డ పోలీస్ సబ్ డివిజన్ సిబ్బంది అందరికీ డీయస్పీ ప్రమోద్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## నేడు పాఠశాలలకు, జూనియర్ కళాశాలకు సెలవు :

**జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా**



**అక్టోబర్ 27 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )** 'మొంథా' తుఫాను నేపథ్యంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ఈ నెల 28న (మంగళవారం) అన్ని ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ పాఠశాలలు, అంగన్వాడీ పాఠశాలలకు, అలాగే అన్ని ప్రభుత్వ, ప్రైవేట్, జూనియర్ కళాశాలకు సెలవు ప్రకటించినట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఉత్తర్వులను అన్ని రకాల పాఠశాలలు, జూనియర్ కళాశాలల యాజమాన్యాలు విధిగా అమలుచేయాలని కలెక్టర్ ఆదేశించారు.

# ముందస్తు నివారణ చర్యలతోనే మొంథా తుఫాను నష్టాన్ని నివారించగలమని,

**అక్టోబర్ 27 : నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )** ఎటువంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు జిల్లా అధికార యంత్రాంగం సంసిద్ధంగా ఉండాలని తుఫాను జిల్లా ప్రత్యేకాధికారి యువరాజ్ అధికారులకు సూచించారు. సోమవారం ఉదయం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లతో కలిసి తుపాన్‌కు సంబంధించి తీసుకోవాల్సిన అప్రమత్తత చర్యలపై జిల్లా ప్రత్యేకాధికారి యువరాజ్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుపాన్ ప్రభావం ఎలాగైనా వుండోచ్చని, ముందస్తు జాగ్రత్త చర్యలతోనే నష్టనివారణ సాధ్యమన్నారు. ప్రధానంగా రెవెన్యూ, పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యుఎస్, మెడికల్ అండ్ హెల్త్, ఐసిడిఎస్ శాఖల అధికారులు, సిబ్బందిగా చాలా అప్రమత్తంగా వుంటూ ప్రజలకు ఇబ్బంది కలగకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వపరంగా పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ఈ సందర్భంగా జిల్లా ప్రత్యేకాధికారి యువరాజ్ తెలిపారు.

జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల మాట్లాడుతూ జిల్లాలో తుపాను నుంచి ప్రజలను రక్షించేందుకు ఎన్ డి ఆర్ ఎఫ్ ఒకటి, ఎస్ డి ఆర్ ఎఫ్ ఒక బృందాన్ని సిద్ధంగా ఉంచినట్లు చెప్పారు. ప్రజలకు సహాయం అందించేందుకు 24 గంటలు పనిచేసేలా కంట్రోలు రూంను కలెక్టరేట్‌లో ఏర్పాటుచేసినట్లు చెప్పారు. 08612331261, 7995576699 నెంబర్లలో ప్రజలు సహాయం కోసం ఫోన్ చేయాలని సూచించారు.



జిల్లాలో 9 తీర మండలాలు ఉండగా, వీటిలో 42 సెన్సిటివ్ గ్రామాలు, 166 హాబిటేషన్లు గుర్తించామన్నారు. తుఫాన్ ప్రభావం సమయంలో ప్రజలకు సురక్షిత ఆశ్రయం కల్పించేందుకు 144 రిలీఫ్ సెంటర్లను సిద్ధం చేసినట్లు తెలిపారు. అవసరమైతే ఈ రిలీఫ్ కేంద్రాలను ఉపయోగించుకుంటామని తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా 377 చౌక దుకాణాలతో రిలీఫ్ సెంటర్లను అనుసంధానించి, అవసరమైన పిడిఎస్ బియ్యం సరఫరా దాదాపు పూర్తయిందని తెలిపారు. పెన్నానది పరివాహక సమీప ప్రాంతాల్లో వరదలు ప్రభావం చూపే 40 సున్నిత ప్రదేశాలను గుర్తించి తాత్కాలిక మరమ్మత్తు పనులు జరుగుతున్నాయని వివరించారు. ప్రతి మండలానికి ప్రత్యేక అధికారులను నియమించామన్నారు. తుపాన్ ప్రభావ సమయంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా జిల్లా యంత్రాంగం అన్ని ముందస్తు చర్యలు తీసుకుందని, ఎటువంటి ముప్పునైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఈ సందర్భంగా కలెక్టర్ హిమాన్షు శుక్ల స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, డిఆర్ విజయ్‌కుమార్, జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

# గత వారం రోజుల నుంచి మెంతా తుఫాను పై ముందస్తు చర్యలు తీసుకుంటున్నాం

**నెల్లూరు రూరల్ నియోజకవర్గం లో యూరియా విషయంలో ఏ ఒక్క రైతు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.**

**అక్టోబర్ 27 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి)** నేడు నెల్లూరు రూరల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నెల్లూరు రూరల్ మండలం అధ్యక్షులు బూడిద విజయకుమార్ అధ్యక్షతన మొంథా తుఫాన్ కు తీసుకోవలసిన జాగ్రత్త చర్యలు మరియు రైతులకు యూరియా పంపిణీ పై వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశంలో పాల్గొన్న టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో నెల్లూరు రూరల్ మండలంలో మొంథా తుఫాన్ పై అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నాం ఎటువంటి సమస్య ఉన్న ఎప్పుడూ నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయం అందుబాటులో ఉంటుంది. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి రైతు పక్షపాత ప్రభుత్వంగా ఉంటూ, ఎక్కడ కూడా యూరియా కొరత లేకుండా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు గారు, డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ గారు, రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ గారు ప్రత్యేక చొరవ తీసుకొని ప్రతి రైతుకు యూరియాను అందచేస్తున్నారు. ప్రతి రైతుకు యూరియా అందించడమే నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి గారి లక్ష్యం. రైతులు ఎవరు ఆందోళన చెందవద్దు ప్రతి రైతుకు సరిపడా యూరియా అందుబాటులో ఉంది. టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పై కార్యక్రమంలో




నెల్లూరు రూరల్ మండల మఖ్యనాయకులు, నెల్లూరు రూరల్ ఎమ్మార్వో, ఎం.డి.ఓ., డి.టి., మండల అగ్రికల్చర్ ఆఫీసర్, ఎలక్ట్రికల్ ఎ.డి., ఎ.ఇ.లు, ఇరిగేషన్ ఏ.ఈ., పంచాయతీ రాజ్ ఎ.ఇ., ఆర్.బ్ల్యూ.ఎస్. ఎ.ఇ., వీఆర్వోలు, పంచాయతీ సెక్రటరీలు, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

# గుత్తి ప్రభుత్వ ఆసుపత్రి ముందు ప్రజలకు సరైన వైద్యం అందించడం లేదని సిపిఎం ఆధ్వర్యంలో నిరసన.

**గుత్తి అక్టోబర్ 27 (ప్రజా జ్యోతి న్యూస్ )** అనంతపురం జిల్లా గుత్తి ప్రభుత్వ వైద్యశాల ముందు సోమవారం సిపిఎం నాయకుల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి నిర్మల మాట్లాడుతూ గుత్తి ప్రభుత్వాసుపత్రిలో సరైన వైద్య సిబ్బందితో పాటు వైద్య పరికరాలను ఏర్పాటు చేయాలని అదేవిధంగా గుత్తి మండలా ఆధర్వం లోని చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చే నిరుపేద ప్రజలకు సరైన వైద్య సదుపాయాలు కల్పించాలని అదేవిధంగా వైద్యం కోసం వచ్చిన రోగులకు ఎమర్జెన్సీ బాధితులకు ఎక్కువగా గుర్తింపు ప్రభుత్వ ఆసుపత్రి వైద్య సిబ్బంది అనంతపురం గాని కర్నూల్ గాని రిఫర్ చేయడం జరుగుతుంది,అతి ముఖ్యంగా చుట్టుపక్కల గ్రామాల్లోని గర్భవతులు అయితే నేమి పట్టణంలోని గర్భవతులు అందరూ వైద్యం కోసం గుత్తి పట్టణ ప్రభుత్వాసుపత్రికి వచ్చినప్పుడు వైద్య సిబ్బంది సరైన సదుపాయాన్ని కల్పించకుండా అనంతపురం గాని కర్నూల్ గాని రిఫర్ చేయడం జరుగుతోంది దాని వలన వాళ్ళు అందుకు కావలసిన ఖర్చు పెట్టుకోలేక ఏ ఆర్‌ఎంపీ డాక్టర్ దగ్గర డెలివరీ చేయించుకోవడం జరుగుతుంది దానివల్ల ఎంతో మంది ప్రాణాలు కోల్పోవడం జరుగుతుంది ఇటువంటి సమస్యలన్నిటిని దృష్టిలో పెట్టుకొని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఈరోజు ధర్నా చేసి పైనున్న సమస్యలన్నీ వెంటనే పరిష్కరించాలని సిపిఎం పార్టీ తరఫున రెఫరండం గుత్తి పట్టణ ప్రభుత్వ ఆసుపత్రి వైద్య సిబ్బందికి సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుత్తి మండల సిపిఎం పార్టీ మండల కమిటీ కార్యదర్శి నిర్మల,కెవిపిఎస్ మండల అధ్యక్షుడు మల్లికార్జున, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి అశోక్ కుమార్,మహిళా మండల కార్యదర్శి రేణుక, సిపిఎం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.




# మొంథా తుపాన్ సన్నాహక సమీక్షలో మంత్రి, కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యే

**బాపట్ల అక్టోబర్ 27 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** మొంథా తుపాను ప్రభావం దాటికి ప్రాణ నష్టం జరగకుండా, ఆస్తి నష్టం తగ్గించేందుకు అధికారులు సమర్థవంతంగా చర్యలు తీసుకోవాలని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, సమాచార, పౌర సంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రి కొలుసు పార్థసారథి ఆదేశించారు. జిల్లా కమాండ్ కంట్రోల్ రూమ్‌లో అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన అత్యవసర సమావేశం నిర్వహించారు.లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, ముఖ్యంగా గర్భిణుల తరలింపుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. తుపాను పూర్తిగా తగ్గేవరకు మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లరాదని హెచ్చరించారు. విద్యుత్ స్తంభాలు, చెట్లు కూలినచో తక్షణమే పునరుద్ధరణ చర్యలు చేపట్టాలని, ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతి రెండు గంటలకు ఒకసారి పరిస్థితులను సమీక్షిస్తున్నారని మంత్రి తెలిపారు.పునరావాస కేంద్రాలు వేగంగా ఏర్పాటు చేయాలని జిల్లా ప్రత్యేక అధికారి వేణు గోపాల్ రెడ్డి తెలిపారు. మురుగు నీరు ప్రవాహం దిగువకు వెళ్లడానికి ఎలాంటి ఆటంకం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. తాత్కాలిక శిబిరాల్లో తాగునీరు, విద్యుత్, వైద్య సదుపాయాలు కల్పించాలని సూచించారు. తుపానును ఎదుర్కొడానికి యంత్రాంగం అప్రమత్తంగా ఉందని, ప్రజలకు సమస్యలు రాకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో చెరువులు, కాల్వలు నిండిపోవడం వల్ల పంటలకు నష్టం సంభవించే అవకాశముందని తెలియజేశారు . వైద్యశిబిరాలు ఏర్పాటు చేసి, అవసరమైన ఔషధాలు సిద్ధంగా ఉంచాలని సూచించారు. మొంథా తుపాను నేపథ్యంలో బాపట్ల జిల్లాకు రెడ్ అలర్ట్ జారీ అయింది అన్నారు. 28వ తేదీ రాత్రికి కోనసీమ వద్ద తీరాన్ని తాకే అవకాశం ఉందని ఆయన తెలిపారు. 944 ఆవాస ప్రాంతాల్లో 673 పునరావాస కేంద్రాలు సిద్ధం చేసామన్నారు. మూడు రోజుల పాటు విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించామన్నారు.జిల్లా వ్యాప్తంగా 340 జెసిబీలు, 42 క్రేన్‌లు, 885 ట్రాక్టర్లు, 2,283 బోట్లు సహాయక చర్యలకు సిద్ధంగా ఉన్నాయని కలెక్టర్ చెప్పారు.



బీచ్‌లను తాత్కాలికంగా మూసివేసి, ప్రమాదకర ప్రాంతాల్లో పోలీసులు కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేశామని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వరరావు, ఐపీఎస్. తెలిపారు.నిత్యావసర సరుకులు, పెట్రోల్, డీజిల్ కొరత లేకుండా ముందస్తు చర్యలు తీసుకున్నామని జిల్లా సంయుక్త కలెక్టర్ ఎస్. భావన వివరించారు.ఈ సమావేశంలో బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ, డి.ఆర్.ఓ జి. గంగాధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ ఎంపీడీవో గా వై.శివప్రసాద్ రావు బాధ్యతలు స్వీకరణ



**సీతారామపురం అక్టోబర్ 27(ప్రజా జ్యోతి న్యూస్)** సీతారామపురం మండల డిప్యూటీ ఎంపీడీవో గా వై.శివప్రసాద్ రావు సోమవారం బాధ్యతలను స్వీకరించారు .ఆయన గుంటూరు జిల్లా కేంద్రంలోని పంచాయతీరాజ్ కార్యాలయం నుండి పదోన్నతి పొంది బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మండల అభివృద్ధికి అన్ని విధాల సహకరిస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రజలందరికీ అందేలా చర్యలు చేపడతానన్నారు.ఆయనకు పలువురు అధికారులు మరియు నాయకులు శు భాకాంక్షలు తెలిపారు.

## శ్రీకాకుళం నుంచి నెల్లూరు జిల్లాల వరకు రెడ్ అలెర్ట్ జారీచేసిన వాతావరణ శాఖ


**రాయలసీమ జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్**



**అక్టోబర్ 27 నెల్లూరు జిల్లా ప్రతినిధి ( ప్రజా జ్యోతి )**మొంథా తుపాను ప్రభావంతో ఏపీలోని పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నాయి. ఉమ్మడి శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ, ఉభయ గోదావరి, కృష్ణా జిల్లాల్లో చిరుజల్లులు కురుస్తున్నాయి. కాకినాడలో ఈ ఉదయం చిరుజల్లులు పడగా.. ఉదయం 10 గంటల తర్వాత వర్షం తీవ్రత పెరిగింది. విశాఖలోని మధురవాడలో ఈదురుగాలులతో కూడిన వర్షం పడుతోంది. నేడు శ్రీకాకుళం నుంచి నెల్లూరు జిల్లాల వరకు వాతావరణ శాఖ అధికారులు రెడ్ అలర్ట్ జారీ చేశారు. రాయలసీమ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. మత్స్యకారులు ఐదు రోజుల పాటు వేటకు వెళ్లొద్దన్నారు. అన్ని పోర్టుల్లో ప్రమాద హెచ్చరికలను అధికారులు జారీ చేశారు. విశాఖ తీరంలో అలల ఉద్ధృతి ఎక్కువగా ఉండటంతో రుషికొండ, సాగర్నగర్ బీచ్లను అధికారులు తాత్కాలికంగా మూసివేశారు. మంగళవారం భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఒకట్రెండు చోట్ల అత్యంత భారీ వర్ష సూచనలు ఉన్నట్లు చెప్పారు. తీర ప్రాంత జిల్లాల్లో అధికారులు పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశారు.

## నమః శివాయ ...నమో నమామి

- శివాలయాల్లో నెలకొన్న కార్తీకమాస శోభ
- శివ నామస్మరణతో మారుమ్రోగిన శివాలయాలు
- వేకువజాము నుండే ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు
- దర్శనానికి బారులు తీరిన భక్తులు




**పొందూరు, ప్రజాజ్యోతి న్యూస్:** కార్తీకమాసం మొదటి సోమవారం సందర్భంగా పొందూరు మండల కేంద్రంలో అగ్రహారం వీధిలో వెలసియున్న శ్రీ ఉమా రామలింగేశ్వర ఆలయం భక్తులతో కిటకిటలాడింది. ఆలయ ప్రధాన అర్చకులు ఆరవిల్లి శేఖర్ శర్మ వేకువజాము నుండే మహాశివునికి వేద మంత్రాలతో అభిషేకాలు , బిల్వార్చన ,ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీటితో పాటు మండల కేంద్రంలో ఉన్న సోమలింగేశ్వర ,భ్రమరాంబ మల్లికార్జున , కంచి కామాక్షి ఏకాభరేశ్వర ఆలయం ,కాశీ విశ్వేశ్వర శివాలయాలకు భక్తులు బారులు తీరారు. పట్టణ పరిసర ప్రాంతాల నుండి భక్తులు తరలి రావడంతో ఆలయ పరిసరాలు ,క్యూలైన్లలలో భక్తుల తాకిడి నెలకొంది. హర హర మహాదేవ శంభో శంకర అంటూ స్వామి దర్శనానికి తెల్లవారు జాము నుండే ఆలయ ప్రాంగణానికి భక్తులు చేరుకున్నారు. భక్తుల సందడి తో శివాలయాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో ఆలయ పురోహితులు కూన పులి విశ్వేశ్వర శర్మ,రామకృష్ణ శర్మ భోళా శంకరుడుకి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. శ్రీ కంచి కామాక్షి ఏకాంభరేశ్వర ఆలయంలో పురోహితులు గన్నవరపు నాగు మహా శివునికి పాలాభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు ఆలయ ప్రాంగణం వద్ద ఏర్పాటు చేసిన శివ పార్వతుల కొలను వద్ద వేకువజామున దీపాలను వెలిగించి నీటిలో విడిచిపెట్టారు.శివాలయాల ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఎటువంటి ఇబ్బందులూ కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. .


## నవంబర్ 3నుంచి టెట్ - డీఎస్సీ ఫ్రీ కోచింగ్



**అక్టోబర్ 27 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో టెట్, డిఎస్సీ ఫ్రీ కోచింగ్ ను నవంబర్ 3వ తేదీ సోమవారం నుంచి ఎస్జిటి అలాగే స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీషు, సైకాలజీ సబ్జెక్టులను జనవిజ్ఞాన వేదిక కార్యాలయం ఎస్-30, ఎస్-31 నందు ఇవ్వనున్నట్లు జెవివి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తవ్వా సురేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి నంగా రాజేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు పోస్టర్స్ ని ఆవిష్కరించారు. కోచింగ్ ని అనుభవం కలిగిన ఫ్యాకల్టీ లతో ప్రారంభింస్తున్నట్లు వారు తెలిపారు. కోచింగ్ కి హాజరు కావలనే వారు 9705333305 నెంబర్ కి కాల్ చేసి పేర్లు నమోదు చేసుకోగలరు. కార్యక్రమం లో రాష్ట్ర కమిటీ సభ్యులు ఎన్ సునీత, జిల్లా గౌరవ సలహాదారులు వై. గోపినాథ్ రెడ్డి, పట్టణ సభ్యులు రాకేష్, చెకుముకి కన్వీనర్ రవిబాబు, బాల నరసింహులు, యూసఫ్ తదితరులు పాల్గొన్నారు.

# అక్కమాంబ పేరంటాలను దర్శించుకున్న మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం





- ఘనంగా స్వాగతం పలికిన ఆలయ కమిటీ సభ్యులు
- వేద మంత్రోర్చనలతో అక్కమాంబ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించిన తమ్మినేని

**పొందూరు,ప్రజాజ్యోతి న్యూస్:**కోర్కెలు తీర్చే కల్పవల్లి.. .ఉత్తరాంధ్ర ప్రజల ఆరాధ్య దైవం అయినటువంటి శ్రీ అక్కమాంబ పేరంటాల ఉత్సవాలు సందర్భంగా మాజీ స్పీకర్ , వైసిపి రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు దర్శించుకున్నారు. నాగవంశ సంక్షేమ సంఘం ఆలయ కమిటీ సభ్యులు తమ్మినేని సీతారాంకు ఘన స్వాగతం పలికారు. పురోహితులు కూన పులి రామకృష్ణ శర్మ వేద మంత్రోర్చనల మధ్య పేరంటాల తల్లికి తమ్మినేని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తమ్మినేని సీతారాం మాట్లాడుతూ పిలిస్తే పలికే తల్లి,ఉత్తరాంధ్ర ప్రజల ఆరాధ్య దైవం అక్కమాంబ పేరంటాలు ఎంతో మహిమ గల తల్లి అని అన్నారు. తరతరాలుగా కార్తీక మాసం తొలి సోమవారం అంగరంగ వైభవంగా పొందూరు పట్టణంలో అక్కమాంబ పేరంటాల ఉత్సవాలను నిర్వహించడం ఇక్కడ ఆనవాయితీ అని పేర్కొన్నారు. పట్టణ ప్రజలు ఏ శుభకార్యం తలపెట్టాలన్న ముందుగా పేరంటాల తల్లికి మొక్కు తీర్చుకున్న తర్వాతనే పనులు ప్రారంభిస్తారని అన్నారు. తల్లి ఆశీసులు మండల ప్రజానీకం మీద ఎల్లప్పుడూ ఉండాలని ,మండల ప్రజానీకం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు పప్పల రమేష్ కుమార్ , ఉప ఎంపీపీ ప్రతినిధి వందాన వెంకట రావు,మాజీ ఏ.ఎం.సి చైర్మెన్ బాడాన సునీల్ , హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ మెంబర్ అల్లంశెట్టి గిరి,కూన రావణమ్మ , అనకాపల్లి రామకృష్ణ , అనకాపల్లి ఆదిలక్ష్మీ , ఉప సర్పంచ్ అనకాపల్లి గోవింద్,నాగరాజు , కొంచాడ సర్పంచ్ అనురాధ ,రాంబిల్లి అప్పారావు ,కొన్న సత్తిబాబు , బందారు ప్రతాప్ కుమార్ , వైఎస్సార్సీపీ నాయకులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మొంథా తుఫాన్ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

ఆపదలో ఉన్న ప్రజలనుసురక్షిత ప్రాంతాలకు తరలించాలి.జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్.

**పోడూరు, అక్టోబర్ 27,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).**మొంథా తుఫాన్ నేపథ్యంలో ప్రజలు ఆపదలో ఉన్నట్లయితే వారిని వెంటనే వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు గాను ఎమర్జెన్సీ రిస్క్ టీంలు రెండు వాహనములను ఏర్పాటు చేయడం జరిగినదని జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు.ఈ వాహనములు పాలకొల్లు పట్టణంలోనీ అన్ని వార్డుల్లో పర్యవేక్షించడానికి ఏర్పాటు చేశామన్నారు.ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు, మధ్యాహ్నంరెండు గంటల నుండి రాత్రి 10 గంటల వరకు, రాత్రి పది గంటల నుండి ఉదయం 6 గంటల వరకు మూడు బృందాలుగా ఏర్పడి 24/7 పెట్రోలింగ్ చేయడం జరుగుతుందన్నారు.ఏ సమయంలోనైనా ఎవరికీ ఎటువంటి ఇబ్బందులు కలిగిన వాహనంలో పునరావాస కేంద్రములకు తరలించడం జరుగుతుందని అన్నారు. పాలకొల్లు పట్టణం 10, 11 వార్డులు సంబంధించిన సచివాలయమును సోమవారం ఆయన సందర్శించారు. వార్డు ప్లాన్ లను పరిశీలించారు.



పట్టణంలో మురుగునీరు ప్రవహించే దమయంతి మెయిన్ డ్రెయిన్ పరిశీలించారు. డ్రెయిన్ లో ఏ విధమైన ఆటంకాలు లేకుండా మురుగునీరు పారుదల సక్రమంగా ఉండటంతో సంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం తాహసిల్దార్ కార్యాలయమును సందర్శించి వర్షపాతం పరిమాణాన్ని తెలిపే సాధనమును పరిశీలించారు. వర్షపాతం ఎంత నమోదు అయినది వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంలో తహసిల్దార్ వై.దుర్గా కిషోర్, మున్సిపల్ కమిషనర్ కె. విజయ సారథి, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# మొంథా తుఫాను ఎఫెక్ట్

అధికారులు అప్రమత్తం
పునరావాస కేంద్రాలు ఏర్పాటు
తుఫాను గురించి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో సమీక్ష.
ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.
తహసిల్దార్ మనోహర్ రెడ్డి.




**అక్టోబర్ 27 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** మొంథా తుఫాను ప్రభావం వల్ల సోమవారం ఉదయం నుండి సాయంత్రం వరకు, మండలంలోని అన్ని గ్రామాలలో మబ్బులతో కూడిన మేఘాలు కమ్ముకోవడంతో వాతావరణం చల్లగా,చీకటిగా మారింది. మండల అభివృద్ధి అధికారి కార్యాలయం నందు సోమవారం మొంథా తుఫానుపై ముందు జాగ్రత్తలు మరియు తీసుకోవాల్సిన చర్యలపై మండల స్థాయి అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసులు, తాహసిల్దార్ మనోహర్ రెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో షాకీర్ అలీ ఖాన్, ఎస్ ఐ వెంకటరమణ,ఆర్డబ్ల్యూఎస్ ఏఈ మరియు మెడికల్ ఆఫీసర్లు, విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్, వెటర్నరీ డాక్టర్, వ్యవసాయ అధికారి మరియు పలు సచివాలయ సిబ్బంది వైద్య సిబ్బంది లతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించి, తుఫాను ప్రభావిత గ్రామాలలో సంబంధిత అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎప్పటికప్పుడు సమాచారాన్ని మండల కంట్రోల్ రూమ్ కు తెలియపరచాలని అధికారులకు తెలియపరిచారు. తహసిల్దార్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ మండలంలో ప్రస్తుతానికి పర్లపాడు, ఆర్కటవేముల ,టంగుటూరు ,వెలవలి గ్రామాలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పునరావాస కేంద్రాన్ని ఏర్పాటు చేశామని, అలాగే కూలూరు, వాసుదేవపురం గ్రామాలలో ప్రాథమిక పాఠశాలలో పునరావాసా కేంద్రాలను ఏర్పాటు చేసి అధికారులను అందుబాటులో ఉంచామని, గ్రామాలలోని ప్రజలు పాతబడిన మట్టి మిద్దెలలో నివాసం లేకుండా, నూతన భవనాలలో లేదంటే పునరావాస కేంద్రాలలో సురక్షితంగా ఉండాలని, ముఖ్యంగా వర్షం పడే సమయాలలో ప్రజలు అత్యవసరమైతే తప్ప ఇంటి నుండి బయటకు రావద్దని, తమ గ్రామాల లకు సమీపంలోని వంకల దగ్గరకు వెళ్ళరాదని, వాగులను దాటరాదని, చెరువులు, కుంటల సమీపానికి వెళ్ళవద్దని సూచించారు. వర్షం పడే సమయంలో ముఖ్యంగా ఉరుములు మెరుపులు వచ్చే సమయంలో ప్రజలు తమ ఇంటిలోని ఎలక్ట్రానిక్ వస్తువుల కనెక్షన్ తీసివేయాలని, కరెంటు పోల్ దగ్గరకు, అలాగే విద్యుత్ కేబుల్ వైర్లకు దగ్గరకు ప్రజలు వెళ్ళవద్దని తాహసిల్దార్ మనోహర్ రెడ్డి ప్రజలకు సూచించారు.సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ ఐ వెంకటరమణ.పునరావాస కేంద్రాలను పరిశీలిస్తున్న తహసిల్దార్ మనోహర్ రెడ్డి.పలువురు అధికారులు.

## అన్నమయ్య జిల్లా వైఎస్ఆర్ సీపీ ఐటీ వింగ్ వైస్ ప్రెసిడెంట్ గా మజ్జిగ జయచంద్ర రెడ్డి




**రాయచోటి అక్టోబర్ 27(ప్రజా జ్యోతి బ్యూరో అన్నమయ్య జిల్లా)** అన్నమయ్య జిల్లా వైఎస్ఆర్ సీపీ జిల్లా ఐటి వైస్ ప్రెసిడెంట్ గా రామాపురం మండలానికి చెందిన మజ్జిగ జయచంద్ర రెడ్డిని నియమిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం నుండి పార్టీ ఉత్తర్వులు వెలువడినట్లు ఆయన పేర్కొన్నారు. మండలం లో ని చిట్లూరు గ్రామం మజ్జిగవాండ్ల పల్లె కు చెందిన మజ్జిగ జయచంద్ర రెడ్డి కి వై ఎస్ ఆర్ సి పి అన్నమయ్య జిల్లా ఐటి వింగ్ వైస్ ప్రెసిడెంట్ గా నియమిస్తూ మాజీ ముఖ్యమంత్రి పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు ఉత్తర్వులు జారీ చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. నన్ను నమ్మి అన్నమయ్య జిల్లా ఐటి వింగ్ వైస్ ప్రెసిడెంట్ గా బాధ్యత ఇచ్చినందుకు ఎంతో గర్వంగా భావిస్తున్నాను అని అన్నారు. శక్తి వంచన లేకుండా పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తాను అని అన్నారు. అలాగే మా ఐటి వింగ్ కమిటీ సభ్యులు, ఇతర వింగ్స్ నాయకులు మరియు కార్యకర్తలందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతూ అందరం కలిసికట్టుగా పనిచేసి వైఎస్సార్సీపి సిద్ధాంతాలను మరింతగా ప్రజల్లోకి తీసుకువెళ్తామన్నారు. నన్ను నమ్మి పార్టీ కోసం నా కష్టాన్ని చూసి నామీద నమ్మకంతో పదవి కోసం సహకరించిన ఐటీ వింగ్ రాష్ట్ర అధ్యక్షులు సునీల్ రెడ్డి గారికి, వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ భాస్కర్ గారికి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి గారికి, రాష్ట్ర అధికార ప్రతినిధి (హిందూపురం పరిశీలకులు) రెడ్డప్ప గారి రమేష్ కుమార్ రెడ్డి గారికి, జిల్లా అధ్యక్షులు ఆకేపాటి అమరనాథ రెడ్డి గారికి, రాష్ట్ర ఐటి వింగ్ సభ్యుడు రమేష్ రెడ్డి గారికి హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు.

## పోరుమామిళ్ల సర్కిల్ పరిధిలోని కలసపాడు, పోరుమామిళ్ల, కాసినాయన మండల ప్రజల కు పోలీస్ వారి సూచనలు



**అక్టోబర్ 27 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** రాష్ట్రంలో ముంతా తుఫాన్ ప్రభావం సోమ, మంగళ, బుధవారాలలో తుఫాన్ ప్రభావం ఉన్నందున కలసపాడు, పోరుమామిళ్ల, కాశినాయన మండల పరిధిలోని ప్రజలకు పోలీసు వారి విజ్ఞప్తి చేయడం ఏమనగా నేటి నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా పాత ఇళ్ళు, మట్టి మిద్దెలు కూలడానికి/పడిపోవడానికి వకాశమున్నందున మరియు అందువల్ల ఏమైనా జరగడానికి అవకాశం ఉన్నందున అలాంటి ఇళ్లలో నివసిస్తున్న ప్రజలు దయచేసి అక్కడ ఖాళీ చేసి మీకు దగ్గరలోని సురక్షితమైన ప్రదేశంలో/ఇళ్లలో ఉండాలని విజ్ఞప్తి. అలాగే ఇళ్ల దగ్గర కానీ, పొలాల దగ్గర కానీ తడి చేతులతో లేక తడి బట్టలతో కరెంటు ఆన్, ఆఫ్ చేయడం ప్రమాదకరం. అలాగే ఎక్కడైనా వంకలు, వాగులు దాటేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకొని ప్రమాదాల బారిన పడకుండా ఉండాలని విజ్ఞప్తి. ఏమైనా పోలీసు సహాయార్థం ఈ క్రింది నెంబర్ కు ఫోన్ చేయాలి. అదేవిధంగా మూడు మండలాల్లో పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది పోరుమామిళ్ల లోనీ స్త్రీ శక్తి భవన్, రంగసముద్రం సచివాలయం, కలసపాడులో బాలుర ఉన్నత పాఠశాలలో పునరావసకేంద్రం లను ఏర్పాటు చేయడం జరిగింది. డి.శ్రీనివాసులు, ఇన్స్పెక్టర్, పోరుమామిళ్ల సర్కిల్, 9121100630.

## శివాయ.. నీలకంఠాయ...




**అక్టోబర్ 27 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** శివాయ.. నీలకంఠాయ... అంటూ ప్రొద్దుటూరు పట్టణం కార్తీకమాసం తొలి సోమవారం సందర్భంగా మార్మోగిపోయింది. పట్టణంలోని బొల్లవరం లో వున్న శివాలయం, పట్టణ నడిబొడ్డున వున్న అగస్త్యేశ్వరాలయం, రామేశ్వరం లోని రామలింగేశ్వర స్వామి ఆలయం, పెన్నానది తీరాన వున్న అమృతేశ్వరాలయం, తదితర శివాలయాలలో స్వామి, అమ్మవార్ల మూలవిరాట్టులకు విశేష గోక్షీర, పంచామృత అభిషేకాలు, పుష్పాలంకరణ, పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులు కార్తీక దీపాలు వెలిగించి తమను తమ కుటుంబాలను కాపాడాలని వేడుకున్నారు. అనంతరం పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## నాగిరెడ్డిపల్లెలో రచ్చబండ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ..





**చింతకొమ్మదిన్నె అక్టోబర్ 27 (ప్రజాజ్యోతి)** చింతకొమ్మదిన్నె మండలం నాగిరెడ్డిపల్లె గ్రామంలో సోమవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా "కోటి సంతకాల సేకరణ" మరియు "రచ్చబండ" కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రైవేట్ రంగానికి అప్పగించకుండా, పేద మరియు మధ్యతరగతి విద్యార్థుల ప్రయోజనాలను కాపాడాలని కోరారు. ప్రజల ఆందోళనను బలంగా ప్రతిబింబించే ఈ కార్యక్రమంలో స్థానికులు ఉత్సాహంగా పాల్గొన్నారు కమలాపురం నియోజకవర్గ ఇంచార్జి నరేన్ రామాంజుల రెడ్డి మాట్లాడుతూ, "వైద్య విద్యను వ్యాపారంగా మార్చే ప్రయత్నం ప్రజా ప్రయోజనాలకు విరుద్ధం. ప్రభుత్వ వైద్య విద్యా వ్యవస్థను బలపర్చడం అత్యవసరం," అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## నయనతారకు మరో ఆఫర్!



నందమూరి బాలయ్య ఏడాదికి రెండు సినిమాలు చేసుకుంటూ ముందుకు దూసుకు వెళ్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం అఖండ 2 సినిమాతో ఫుల్ బిజీగా ఉన్న నందమూరి బాలయ్య, మరో నెలలో కొత్త సినిమా ప్రారంభించనున్నారు.గోపీచంద్ మలినేనితో మరో సినిమా తీసేందుకు బాలయ్య సిద్ధమయ్యారు. 111 అనే వర్కింగ్ టైటిల్ తో వస్తున్న ఈ సినిమా నవంబర్ ఏడో తేదీన పూజా కార్యక్రమాలతో షూటింగ్ ప్రారంభించుకోబోతున్నట్లు టాక్. ఇప్పటికే బాలయ్య-గోపీచంద్ మలినేని కాంబినేషన్ లో వీరసింహారెడ్డి సినిమా వచ్చి సక్సెస్ అయింది. దీంతో మరోసారి గోపీచంద్ కు ఛాన్స్ ఇచ్చాడు నందమూరి బాలయ్య. ఇక ఈసారి మాస్ యాక్షన్ అంశాలతో పాటు రెండు కాలాలకు సంబంధించిన హిస్టారికల్ కథను గోపీచంద్ మలినేని సిద్ధం చేశాడట. టైం ట్రావెల్ లాంటి కథ అని చెబుతున్నారు. ఇందులో కూడా నందమూరి బాలయ్య డబుల్ రోల్ లో కనిపించే ఛాన్సులు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఇలాంటి నేపథ్యంలో ఈ సినిమా నుంచి మరో గాసిప్ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఈ మూవీలో నయనతార హీరోయిన్ గా ఫైనల్ అయినట్లు చెబుతున్నారు. ఇప్పటికే బాలయ్యతో నయనతార చాలా అనే సినిమాలు తీశారు. హిస్టారికల్ కథ కావడంతో బాలయ్య సరసన నయనతార అయితేనే కరెక్ట్ గా ఉంటుందని గోపీచంద్ ఈ నిర్ణయం తీసుకున్నాడట. రెమ్యూనరేషన్ ఎంతైనా ఇచ్చేందుకు చిత్ర బృందం సిద్ధం అయిందని టాక్ వినిపిస్తోంది.

## సూర్య-46 మూవీలోకి స్టార్ బ్యూటీ ఎంట్రీ

స్టార్ హీరో సూర్య, డైరెక్టర్ ఆర్.జే. బాలాజీ కాంబినేషన్‌లో వస్తున్న లేటెస్ట్ మూవీ 'కరుప్పు'. డ్రీమ్ వారియర్ పిక్చర్స్ బ్యానర్‌పై రూపొందుతోన్న ఈ చిత్రం వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు రాబోతున్నది. ఇక దీంతో పాటు తెలుగులో వెంకీ అట్లూరి దర్శకత్వంలో మరో మూవీ చేయబోతున్న విషయం తెలిసిందే. 'సూర్య-46'అనే వర్కింట్ టైటిల్‌తో రూపొందుతోన్న ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్స్‌పై నాగవంశీ నిర్మిస్తున్నారు. ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్న ఈ సినిమాకు జీవీ ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నారు. వచ్చే ఏడాది షూటింగ్ స్టార్ట్ కాబోతున్న ఈ చిత్రంలో తాజాగా ఓ స్టార్ బ్యూటీ కూడా యాడ్ అయినట్లు ఇచ్చారు మేకర్స్. ఇందులో రవీన్ టండన్ కూడా భాగం కాబోతున్నట్లు తెలుపుతూ.. 'ఎవర్ గ్రీన్ రవీన్ టండన్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు. ాబతీఅఘ46 లోకి మిమ్మల్ని చేర్చుకున్నందుకు చాలా సంతోషంగా ఉంది. మీతో ముందు ముందు ఉండబోయే అద్భుతమైన ప్రయాణం కోసం వేచి చూస్తున్నాము' అని తెలిపారు.



## పరిచయం నుంచి పరిణయం వరకు..

విష్ణు విశాల్ నటిస్తున్న ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ 'ఆర్యన్'. ప్రవీణ్ కె దర్శకత్వంలో విష్ణు విశాల్ స్టూడియోజ్, శుభ్రా, ఆర్యన్ రమేష్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఇటీవల విడుదలైన టీజర్, ట్రైలర్ మంచి బజ్ క్రియేట్ చేశాయి. ఫస్ట్ సింగిల్ చార్ట్ బస్టర్ హిట్ అయ్యింది. ఇప్పుడు మేకర్స్ 'పరిచయమే..' సాంగ్ రిలీజ్. జిబ్రాన్ ఈ సాంగ్‌ని బ్యూటీఫుల్ లవ్ మెలోడీగా కంపోజ్ చేశారు. సామ్రాట్ అందించిన లిరిక్స్ అందర్నీ అలరిస్తున్నాయి. జిబ్రాన్, అభివి, భృత్త వోకల్స్ లవ్లీ ఫీల్‌ని యాడ్ చేశాయి. ఈ సాంగ్‌లో లీడ్ పెయిర్ జర్నీ హత్తుకునేలా ఉంది. సెల్వరాఘవన్, శ్రద్ధా శ్రీనాథ్, మానస చౌదరి కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రంలో విష్ణు విశాల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో నటిస్తున్నారు. సాయి రోనక్, తారక్ పొన్నప్ప, మాల పార్వతి, అవినాష్, అభిషేక్ జోసెఫ్ జార్జ్ సహాయక పాత్రల్లో నటిస్తున్నారు. విష్ణు విశాల్ 'ఎఫ్ఐఆర్' చిత్రానికి దర్శకత్వం వహించిన మను ఆనంద్ ఈ చిత్రానికి సహ రచయితగా పనిచేశారు. 'ఆర్యన్' ఈనెల 31న విడుదల కానుంది.



## ఇంటిమేట్ సీన్స్.. అలాంటి రోల్స్‌కు నో

### ధన్య బాలకృష్ణన్

తెలుగులో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటి ధన్య బాలకృష్ణన్ హీరోయిన్‌గా మాత్రమే కాదు.. క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా పలు డిఫరెంట్ రోల్స్‌తో అభిమానులను మెప్పించింది. ప్రస్తుతం ధన్య హీరోయిన్‌గా కృష్ణ లీల అనే మూవీతో ప్రేక్షకుల ముందుకు రానుంది. దేవన్ హీరోగా వస్తోన్న ఈ మూవీ ట్రైలర్ రిలీజైంది. ఈ సందర్భంగా ఈవెంట్‌కు హాజరైన ధన్య బాలకృష్ణన్ తన కెరీర్, అవకాశాలపై ఆసక్తికర కామెంట్స్ చేసింది. తన కెరీర్ ప్రారంభంలో చాలా ఫీలయ్యేదాన్ని ధన్య బాలకృష్ణన్ తెలిపింది. నేను తీసుకున్న కొన్ని నిర్ణయాల వల్ల చాలా అవకాశాలు కోల్పోయానని పేర్కొంది. గ్లామరస్ రోల్స్‌కు నేను పెట్టుకున్న నిబంధనలే కారణమని తెలిపింది. ఇంటిమేట్ సీన్స్ చేయాల్సిన రోల్స్ ఉంటే కూడా నో చెప్పేదాన్ని అని వెల్లడించింది. ఒక మధ్య తరగతి కుటుంబం నుంచి వచ్చి ఇండస్ట్రీలో ఈ స్థాయిలో ఉన్నానంటే చాలా గర్వంగా ఉందన్నారు. చిన్న చిన్న పాత్రలు చేస్తూ నాకు హీరోయిన్ ఛాన్సులు వచ్చాయంటే నా సక్సెస్ కారణమన్నారు. నా ఫ్యామిలీని ఒప్పించి మరి ఇండస్ట్రీలోకి వచ్చానని ధన్య బాలకృష్ణన్ వెల్లడించారు. కాగా.. ధన్య బాలకృష్ణన్ తాజాగా నటించిన చిత్రం కృష్ణ లీల. దేవన్ స్వీయ దర్శకత్వంలో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. తిరిగొచ్చిన కాలం.. అనేది ఈ మూవీకి ట్యాగ్‌లైన్. ఈ సినిమాను మహాసేన్ విజువల్స్ బ్యానర్‌లో జ్యోత్స్న నిర్మిస్తున్నారు.



## తొలి భారతీయ సూపర్ షీ సినిమా

"శుక్ర', 'మాటరాని మౌనమిది', 'ఏ మాస్టర్ పీస్' వంటి డిఫరెంట్ సినిమాలతో మూవీ లవర్స్ దృష్టిని ఆకట్టుకుంటున్న దర్శకుడు పూర్వాజ్ 'కిల్లర్' అనే సై-ఫై యాక్షన్ థ్రిల్లర్ మూవీని రూపొందిస్తున్నారు. ఈ చిత్రంలో ఆయన హీరోగా నటిస్తుండటం విశేషం. జ్యోతి పూర్వజ్ హీరోయిన్‌గా కనిపించనున్న ఈ చిత్రంలో విశాల్ రాజ్, దశరథ, చందూ, గౌతమ్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఉర్వీష్ పూర్వజ్ సమర్పణలో ఏయు అండ్ ఐ, మెర్జ్ ఎక్స్ ఆర్ సంస్థతో కలిసి థింక్ సినిమా బ్యానర్ పై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. పూర్వాజ్ ప్రజయ్ కామత్, ఎ.పద్మనాభరెడ్డి కొలాబ్రేషన్‌లో నిర్మాణమవుతున్న రెండవ చిత్రమిది. ఆదివారం ఈ మూవీ అప్డేట్ ఇచ్చారు మేకర్స్. ఈ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు తుది దశకు చేరుకుంటున్నట్లు మేకర్స్ తెలిపారు. ఇండియా ఫస్ట్ సూపర్ షీ మూవీగా ప్రేక్షకుల్లో ఆసక్తి రేపుతోంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి రిలీజ్ చేసిన గ్లింప్స్‌కు హ్యూజ్ రెస్పాన్స్ వచ్చింది. మైథాలజీ, సైన్స్ ఫిక్షన్, సూపర్ హీరో..ఇలాంటి ఎలిమెంట్స్‌తో ఈ సినిమా ఆద్యంతం ఆసక్తికరంగా రూపొందుతోంది. త్వరలోనే ఈ సినిమా రిలీజ్ డేట్‌ను మేకర్స్ అనౌన్స్ చేయబోతున్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com